తరంగాలు

రిపోర్టర్లు కావలెను

అతి తక్కువ కాలంలో తెలుగు రాష్ట్రాల్లో అత్యంత ప్రజాదరణ పొందుతున్న 'తరంగాలు' జాతీయ దినపత్రిక నందు పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని జిల్లాలోని అన్ని మండలాల నుండి రిపోర్టర్లు కావలెను.

సంప్రదించండి...

ఎడిటర్: గడ్డం నాగరాజు గౌడ్

94949 23460



https://epaper.tharangalu.in

RNI. TELTEL / 2022 / 83463

జాతీయ దిన ప్రతిక

# తరంగాలు

Tharangalu Daily News Paper

ప్రతి అక్షరం.... సామాన్యుడి అస్త్రం...

హైదరాబాద్
శనివారం
25 జులై 2026
సంపుటి 03
సంచిక 284
పేజీలు 8
వెల రూ.5.00

Published From : Hyderabad,Circulated:Telangana,Andhrapradesh    Epaper: www.tharangalu.in.com


## డ్రగ్స్‌పై ఉక్కుపాదం మోపేందుకు కఠిన నిబంధనలు

- ఉన్నతాధికారులకు సిఎం రేవంత్ అదేశాలు

హైదరాబాద్, జులై 24 తరంగాలు    డ్రగ్స్‌పై ఉక్కుపాదం మోపేందుకు కఠిన నిబంధనలు తీసుకురావాలని ఉన్నతాధికారులను తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారు. డ్రగ్స్ నిరోధంపై ప్రభుత్వం ➤ మిగతా 2వ పేజిలో..




## కాక్రోచ్ ఆందోళనలకు బీఆర్ఎస్ సంఘీభావం

- కేంద్రమంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాల్సిందే
- ఇందిరాపార్క్ ధర్నాలో కెటిఆర్ డిమాండ్

➤ మిగతా 2వ పేజిలో..

# జనావాసాల్లోనే ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం

- ఓఆర్ఆర్ లోపల ప్రభుత్వ భూముల గుర్తింపు
- పోలీసు, రెవెన్యూ, రవాణా శాఖల భూముల సేకరణ
- క్యూర్ పరిధిలో ఇళ్ల నిర్మాణంపై సిఎం రేవంత్ సమీక్ష



హైదరాబాద్, జులై 24 తరంగాలు నగరంలోని కోర్ అర్బన్ రీజియన్ ఎకానమీ క్యూర్ పరిధిలో నిర్మించే ఇందిరమ్మ ఇళ్లు జనావాసాల పరిధిలోనే ఉండేలా చూడాలని సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశం చారు. క్యూర్ పరిధిలో ఇళ్లపై ఉన్నతాధికారులతో ఆయన సమీక్ష నిర్వహించారు. ఓఆర్ఆర్ లోపల నిరుపయోగంగా ఉన్న వివిధ స్థలాలను గుర్తించాలని సూచించారు. ఇప్పటికే పలు నియోజకవర్గాల్లో స్థలాలను గుర్తించినట్లు అధికారులు సీఎం దృష్టికి తీసుకెళ్లారు. పోలీసు, రెవెన్యూ, రవాణా శాఖలకు సంబంధించిన స్థలాలను తీసుకుని.. ఆయా శాఖలకు వేరే చోట కేటాయించాలని రేవంత్ ఆదేశించారు. ఇందిరమ్మ ఇళ్లను జనావాసాలకు దూరంగా కేటాయిస్తే ఉద్యోగ, ఉపాధి అవకాశాలకు ఇబ్బందులు తలెత్తడంతో పాటు అవి నిరుపయోగంగా మారే అవకాశముందని సీఎం అభిప్రా యపడ్డారు. ప్రజల పని ప్రదేశాలకు దగ్గరగా.. జనావాసాల పరిధిలో ఇళ్లు నిర్మిస్తే నిరుపేదలు జీవనోపాధి కోల్పోకుండా ఉంటారన్నారు. క్యూర్ ఏరియాలోని పలు నియోజకవర్గాల్లో ఒక్కో ప్లాట్ దాదాపు 528 చదరపు అడుగుల విస్తీర్ణంతో, 400 చదరపు అడుగుల కార్పెట్ ఏరియాతో ఇళ్లు నిర్మించనున్నారు. ఒక్కో ఇంటి నిర్మాణానికి దాదాపు రూ.11 లక్షలు ఖర్చవుతుండగా, దీనిలో ప్రభుత్వం రూ. 5 లక్షల మేర సబ్సిడీని అందించనుంది. మిగిలిన రూ.6 లక్షలు లబ్దిదారుడి వాటాగా చెల్లించాల్సి ఉంటుంది. భూమికయ్యే ఖర్చు ➤ మిగతా 2వ పేజిలో..



## గ్లోబరీనా సంస్థ నిర్వాకంతో 28మంది బలి

- మీడియా సమావేశంలో మండిపడ్డ పిసిసి చీఫ్

➤ 2వ పేజిలో..

## ఢిల్లీ ఆందోళన ముసుగులో అరచాక శక్తులు

- పార్లమెంట్‌పై దాడి చేసేందుకు కుట్రలు
- పోలీసులు, జర్నలిస్టులపై దాడులకు తెగించారు
- విద్యార్థుల చేతుల్లో రాళ్లు ఎక్కడినుంచి వచ్చాయి
- విపక్షాలు పార్లమెంట్‌కు రాకుండా ఎగదోసే కార్యక్రమం చేశాయి
- దుష్ప్రచారం చేస్తున్న పాక్‌కు చెందిన 480 సోషల్ మీడియా అకౌంట్లు సీజ్
- గతంలో అన్ని రాష్ట్రాల్లో పేపర్లు లీక్ అయితే వారంతా రాజీనామా చేశారా
- మీడియా సమావేశంలో కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్

➤ 2వ పేజిలో..



## పేపర్ లీక్ కేసులపై కఠిన నిర్ణయం

- దోషులకు పదేళ్ల జైలు..పదికోట్ల జరిమానా
- చట్టంలో మార్పులకు కేంద్ర కేబినేట్ నిర్ణయం
- అధికారికంగా వెల్లడించని ప్రభుత్వం

న్యూఢిల్లీ, జులై 24 తరంగాలు : పేపర్ లీకులకు పాల్పడే వారిని కఠినంగా శిక్షించేందుకు కేంద్ర ప్రభుత్వం సిద్ధమైంది. ఇందుకు సంబంధించిన చట్టాన్ని సవరించేందుకు ప్రధాని మోదీ అధ్యక్షతన జరిగిన క్యాబినెట్ సమావేశంలో నిర్ణయించినట్లు సంబంధిత వర్గాల సమాచారం. ముఖ్యంగా ప్రశ్నపత్రాల లీకల ఘటనలో దోషులకు పదేళ్ల వరకు జైలు శిక్ష, రూ.10 కోట్ల వరకు జరిమానా విధించేలా ముసాయిదా బిల్లును రూపొందించినట్లు తెలుస్తోంది. ఈ బిల్లును క్యాబినెట్ ఆమోదించింది. అయితే, దీనిపై అధికారిక ప్రకటన రావాల్సి ఉంది. 2024 నాటి ప్రవేశ పరీక్షల (అక్రమ పద్ధతుల నివారణ) చటానికి ➤ మిగతా 2వ పేజిలో..

# నీట్‌పై పార్లమెంట్‌లో ఆగని ఆందోళన

- వరుసగా ఐదోరోజూ కొనసాగని సభ
- లోక్‌సభ సోమవారానికి వాయిదా
- రాజ్యసభలో వందేమాతరం బిల్లు పెట్టిన నిత్యానందరాయ్




న్యూఢిల్లీ, జులై 24 తరంగాలు లోక్‌సభ, రాజ్యసభల్లో పేపర్ లీక్‌లపై చర్చ జరపాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ పరిణామాల నేపథ్యంలో లోక్‌సభ ప్రారంభమైన కొద్దిసేపటికే మధ్యాహ్నం 12:00 గంటల వరకు వాయిదా పడింది. అధికార, ప్రతిపక్షాల మధ్య ప్రతిష్ఠంభన కొనసాగింది. నీట్ యూజీ సహా దేశవ్యాప్తంగా చోటుచేసుకున్న పరీక్షల పేపర్ లీక్ వ్యవహారం పార్లమెంట్ వర్షాకాల సమావేశాల్లో తీవ్ర దుమారానికి దారితీసింది. కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయడం సహా ప్రధాని నరేంద్ర మోదీ సభాముఖంగా క్షమాపణ చెప్పాలని ప్రతిపక్షం డిమాండ్ చేసింది. మరోవైపు.. పరీక్షల పేపర్ లీకేజీలను అరికట్టేందుకు కఠిన శిక్షలు విధించేలా కొత్త బిల్లును తీసుకొస్తామని ప్రధాని నరేంద్ర మోదీ ప్రకటించారు. కేంద్ర మంత్రివర్గ సమావేశంలో తుది రూపుదిద్దిన తర్వాత ఆ బిల్లును పార్లమెంట్‌లో ప్రవేశపెడతామన్నారు. ఈ విషయమై పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు మాట్లాడుతూ.. నీట్ అంశంపై సభలో చర్చ జరగాల్సిన అవసరముందన్నారు. మరోవైపు.. విద్యార్థులపై జులై 20న జరిగిన పోలీస్ చర్యలో పెల్లెట్ గన్స్ వినియోగించారని తృణమూల్ కాంగ్రెస్ ఆరోపించింది. ఈ అంశాన్నీ పార్లమెంట్‌లో లేవనెత్తనున్నట్లు పార్టీ రాజ్యసభ ఉపనేత సాగరికా ఘోష్ వెల్లడించారు. ఈ ఘటనపై ప్రధాని మోదీ, హోంమంత్రి అమిత్ షా బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. ఈ నేపథ్యంలో అధికార, విపక్ష సభ్యుల మధ్య వాగ్వాదం నెలకొనడంతో స్పీకర్.. లోక్‌సభను సోమవారానికి ➤ మిగతా 2వ పేజిలో..

## సింగరేణి విస్తరణకు ప్రజా ప్రభుత్వం నిర్ణయం




- రేర్ ఎర్త్ మినరల్స్ మైనింగ్‌లోకి సింగరేణి విస్తరణ
- సింగరేణి భవిష్యత్తుకు అండగా ప్రజా ప్రభుత్వం
- బోగ్గే కాకుండా.. కొత్త రంగాల్లోకి సింగరేణి
- ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క

హైదరాబాద్, జులై 24 తరంగాలు    సింగరేణిని కాపాడుకోవడానికి, బలోపేతం చేయడానికి, అంతర్జాతీయ స్థాయికి విస్తరించడానికి ప్రజా ప్రభుత్వ ం పూర్తి స్థాయిలో మద్దతుగా ఉంటుందని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అన్నారు. సింగరేణి అభివృద్ధి కోసం ప్రభుత్వం తలుపులు 24 గంటలూ తెరిచే ఉంటుందని భరోసా కల్పించారు. రాబోయే 15 – 20 ఏళ్లలో ఇంధన రంగం స్వరూప స్వభావాలు పూర్తిగా మారబోతున్నాయని ఆయన అన్నారు. సోలార్, పంప్డ్ స్టోరేజ్, విండ్, హైడ్రోజన్, రేర్ ఎర్త్ మినరల్స్, ➤ మిగతా 2వ పేజిలో..

## నీట్‌పై పార్లమెంట్‌లో ఆగని ఆందోళన

వాయిదా వేశారు. ఇదిలావుంటే వందేమాతరం గేయానికి చట్టబద్ధ రక్షణ కల్పించాలనే ఉద్దేశంతో కేంద్ర ప్రభుత్వం శుక్రవారం రాజ్యసభలో 'వందేమాతరం బిల్లు'ను ప్రవేశపెట్టింది. కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి నిత్యానందరాయ్ సభలో బిల్లును ప్రవేశపెట్టారు. ఈ గేయాన్ని ఉద్దేశపూర్వకంగా అవమానించే వారికి జైలుశిక్ష సహా ఇతర శిక్షలు విధించేలా, అలాగే గేయాన్ని పూర్తిగా ఆలపించాల్సిందేనని నిబంధనలను ఇందులో పొందుపరిచారు. అయితే.. ఈ బిల్లుపై విపక్ష సభ్యులు తీవ్ర అభ్యంతరం తెలుపుతూ సభలోనే ఆందోళనకు దిగారు. బిల్లు వ్యక్తిగత స్వేచ్ఛ, రాజ్యాంగ హక్కులను కాలరాస్తోందని ఆరోపించారు. అధికార, విపక్ష సభ్యుల మధ్య వాగ్వాదం నెలకొనడంతో సభలో గందరగోళ పరిస్థితులు ఏర్పడ్డాయి. దీంతో రాజ్యసభ కార్యకలాపాలను సభాపతి సోమవారానికి వాయిదా వేశారు.

## పేపర్ లీక్ కేసులపై కఠిన నిర్ణయం

కేంద్రం కీలక సవరణలు చేసినట్టు తెలుస్తోంది. ప్రస్తుతం ఈ చట్టం కింద ప్రశ్నపత్రాల లీకేజీకి పాల్పడిన వ్యక్తిగత కేసుల్లో దోషులకు 3-5 ఏళ్ల జైలు శిక్ష, రూ. 10లక్షల వరకు జరిమానాను విధిస్తున్నారు. అదే వ్యవస్థీకృత నేరాల్లో అయితే 5-10 ఏళ్ల జైలు శిక్ష, రూ.కోటి వరకు జరిమానా ఉంది. ఈ శిక్షలు, జరిమానాలను భారీగా పెంచుతూ చట్టాన్ని సవరిస్తున్నారు. ఇందుకు సంబంధించిన ప్రతిపాదనలపై శుక్రవారం జరిగిన క్యాబినెట్ భేటీలో చర్చలు జరిపారు. అనంతరం ఈ ముసాయిదా బిల్లును క్యాబినెట్ ఆమోదించింది. ఇక, పేపర్ లీకులపై విచారణకు ఫాస్ట్‌ట్రాక్ కోర్టులను ఏర్పాటు చేస్తామని మోదీ వెల్లడించిన సంగతి తెలిసిందే. ఇప్పటికే ఢిల్లీ న్యాయస్థానంలో తొలి ఫాస్ట్‌ట్రాక్ కోర్టు ఏర్పాటవ్వగా.. మరో నాలుగింటిని త్వరలోనే ఏర్పాటు చేయనున్నారు. ఈ న్యాయస్థానాల పరిధిలో.. లీకులకు సంబంధించిన కేసుల విచారణను మూడు నెలల్లో పూర్తిచేసే దోషులకు శిక్ష విధించేలా బిల్లులో ప్రతిపాదనలు చేసినట్టు సమాచారం. వచ్చే వారం ఈ బిల్లును లోక్‌సభ ముందుకు తీసుకొచ్చే అవకాశం ఉంది. నీట్ పేపర్ లీకేజ్ వ్యతిరేకిస్తూ కాక్రోచ్ జనతా పార్టీ చేపట్టిన ఆందోళన ఉధృతమైన నేపథ్యంలో కేంద్రం ఈ చర్యలకు ఉపక్రమించింది. లీకేజీ ఘటనలకు పాల్పడే వారిని కఠినంగా శిక్షిస్తామని స్వయంగా ప్రధాని మోదీ గురువారం అర్ధరాత్రి ప్రత్యేక వీడియో విడుదల చేశారు. ఈ బిల్లును వీలైనంత త్వరగా ఆమోదించేందుకు ప్రయత్నిస్తామని ప్రధాని తెలిపారు.

## డ్రగ్స్‌పై ఉక్కుపాదం మోపేందుకు కఠిన నిబంధనలు

సీరియస్‌గా దృష్టి సారించింది. ఈ నేపథ్యంలో శుక్రవారం హైదరాబాద్‌లో రాష్ట్రంలో మాదక ద్రవ్యాల నిరోధం, భద్రత కమిటీలపై ఆయన సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులకు సీఎం రేవంత్ రెడ్డి పలు కీలక సూచనలు చేశారు. విద్యా సంస్థల్లో డ్రగ్స్ నియంత్రణకు సంబంధించి ఆయా సంస్థల యాజమాన్యాలను బాధ్యులను చేయాలని స్పష్టం చేశారు. క్యాంపస్ లోపల డ్రగ్స్‌కు సంబంధించి ఏ ఘటనకైనా యాజమాన్యాన్నే బాధ్యులను చేయాలని సూచించారు. డ్రగ్స్ విషయంలో క్యాంపస్ బయట జరిగే యాక్టివిటీని గుర్తించి సమాచారాన్ని అందించే వ్యవస్థను ఏర్పాటు చేసే అంశాన్ని పరిశీలించాలని అధికారులను ఆదేశించారు. ÷ుద్యాసంస్థలకు అధికారంతో పాటు బాధ్యతను అప్పగించాలని తెలంగాణ సీఎం పేర్కొన్నారు. విద్యార్థుల ప్రవర్తనలో మార్పులను గుర్తించేందుకు యాజమాన్యాలు ప్రత్యేక విభాగాన్ని ఏర్పాటు చేసుకునేలా చూడాలని అన్నారు. డ్రగ్స్‌కు సంబంధించిన సమాచారం అందించేందుకు విద్యాసంస్థల ఆవరణలో టోల్ ఫ్రీ నెంబర్, ప్రత్యేక క్యూఆర్ కోడ్ ఏర్పాటు చేసే అంశాన్ని పరిశీలించాలని ఉన్నతాధికారులకు స్పష్టం చేశారు. గుర్తించడం, మాన్పించడం, శిక్షించడం.. ఈ మూడు దశలను సమర్థవంతంగా నిర్వహించేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని సీఎం తెలిపారు. డ్రగ్స్ స్వీకరించి పట్టుబడితే డీ-అడిక్షన్ సెంటర్‌కు తరలించాలని అన్నారు. తరచూ పట్టుబడితే కఠినంగా శిక్షించే అంశాన్ని కూడా పరిశీలించాలని సూచించారు. డ్రగ్స్ విషయంలో కఠినంగా వ్యవహరించేందుకు అవసరమైతే చట్టాన్ని రూపొందించే అంశంపై అధ్యయనం చేయాలని అధికారులకు తెలంగాణ సీఎం రేవంత్ స్పష్టం చేశారు.

## కాక్రోచ్ ఆందోళనలకు బీఆర్ఎస్ సంఘీభావం

- కేంద్రమంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాల్సిందే
- ఇందిరాపార్క్ ధర్నాలో కెటిఆర్ డిమాండ్

హైదరాబాద్,జూలై24 ఢిల్లీ జంతర్ మంతర్ వద్ద కాక్రోచ్ జనతా పార్టీ (సీజేపీ) ఆధ్వర్యంలో చేపట్టిన ఆందోళనకు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సంఘీభావం ప్రకటించారు. ఈ సందర్భంగా నిరసన చేపట్టిన విద్యార్థులపై జరిగిన దాడులు అమానుషమని కేటీఆర్ పేర్కొన్నారు. యువత జవాబుదారీతనం కోరుతోందని.. కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ వెంటనే రాజీనామా చేయాలని ఆయన డిమాండ్ చేశారు. యువతపై పెట్టిన కేసులను వెంటనే ఎత్తివేయాలని పేర్కొన్నారు. ఈ మేరకు విద్యార్థులకు సంఘీభావం తెలుపుతూ హైదరాబాద్ ఇందిరాపార్క్ వద్ద కేటీఆర్ నిరసన దీక్ష చేపట్టారు.

ఈ సందర్భంగా ఢిల్లీలో విద్యార్థులు, యువత పోరాటానికి బీఆర్ఎస్ తరఫున కేటీఆర్ సంఘీభావం ప్రకటించారు. 25 రోజులుగా ఢిల్లీలో పార్టీలకు అతీతంగా యువత పోరాడుతోందన్నారు. యువతపై జరుగుతున్న దాడులను దారుణమని తీవ్రంగా ఖండించారు. ఎవరితో పెట్టుకోకూడదో వారితోనే ప్రధాని మోదీ పెట్టుకున్నారని.. ఈ జనరేషన్ చావుకు, ఐటీ, ఈడీ సోదాలకు భయపడేది కాదన్నారు. ఏడాదికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామన్న మోదీ.. మేక్ ఇన్ ఇండియా అడిగితే లీక్ ఇన్ ఇండియా ఇచ్చారంటూ సెటైర్లు వేశారు. న్యాయం చేయాలని విద్యార్థులు అడుగుతున్నారని, వారికి అండగా నిలబడతామని కేటీఆర్ చెప్పుకొచ్చారు. ప్రధాని మోదీపై కొట్లాడితే చోటాభాయ్‌కు ఎందుకు కోపం వస్తుందో అర్థం కావడం లేదని సీఎం రేవంత్ రెడ్డిని ఉద్దేశించి కేటీఆర్ చురకలు అంటించారు. మోదీ అంటే రేవంత్‌కు ఎందుకంత భయమంటూ ప్రశ్నించారు. పాత కేసులు తోడుతారని సీఎం భయపడుతున్నారని ఎద్దేవా చేశారు. ÷ుల్లీలో మోదీ ఇంటి ముందు రాహుల్ గాంధీ ధర్నా చేస్తే రేవంత్ ఎక్కడ ఉన్నారని కేటీఆర్ ప్రశ్నించారు. నీట్ పేపర్ లీక్‌పై ఆయన ఎందుకు మాట్లాడటం లేదని ప్రశ్నలు సంధించారు. విద్యార్థులను కొడుతుంటే సీఎం ఎందుకు మౌనంగా ఉన్నారన్నారు. పేపర్ లీక్‌కు తనకు సంబంధం ఏంటని, యూత్ కాంగ్రెస్ వాళ్లకు బుద్ధి ఉందా? అంటూ మండిపడ్డారు. వాళ్లు దేశంలో ఏం జరిగినా.. కేసీఆర్, కేటీఆర్‌దే తప్పు అంటున్నారని ధ్వజమెత్తారు. రేవంత్ రెడ్డికి నిద్రలో కూడా కేసీఆరే గుర్తు వస్తున్నారని కేటీఆర్ చురకలు అంటించారు.

## ఢిల్లీ ఆందోళన ముసుగులో అరచాక శక్తులు

హైదరాబాద్,జూలై24 ఢిల్లీలో జరిగిన ఆందోళనల్లో విద్యార్థుల ముసుగులో మతతత్వ, కమ్యూనిస్ట్ శక్తులు అరాచకం సృష్టించాయని కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ విమర్శించారు. అలాగే పార్లమెంట్‌పై దాడి చేసేందుకు కుట్ర కూడా చేశారని మండిపడ్డారు. అందులో భాగంగానే దేశ వ్యతిరేక నినాదాలు చేశారని ఆరోపించారు. శుక్రవారం బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో బండి సంజయ్ కుమార్ మాట్లాడుతూ.. పోలీసులు, జర్నలిస్టులపై దాడులతో పాటు అసభ్యంగా ప్రవర్తించారని వివరించారు. పోలీసుల తలలు పగిలినా ఎక్కడా ఫైరిరగ్ చేయలేదని గుర్తు చేశారు. ఈ సమయంలో 118 మంది పోలీసులకు తీవ్ర గాయాలయ్యాయని ఆవేదన వ్యక్తం చేశారు. విధి లేని పరిస్థితుల్లో అరాచక శక్తులపై తప్పనిసరిగా పోలీసులు లాఠీఛార్జ్ చేయాల్సి వచ్చిందని వివరించారు. నీట్ పేపర్ లీక్ వ్యవహారం లక్షలాది మంది విద్యార్థుల భవిష్యత్తు, తల్లిదండ్రుల భావోద్వేగాలతో ముడిపడిన అంశమని అన్నారు. అందుకే ఈ విషయంలో అందరికంటే ప్రధాని మోదీ ఎక్కువగా బాధపడుతున్నారని చెప్పారు. పేపర్ లీక్ చేసిన నిందితులకు కఠిన శిక్ష పడేలా ఫాస్ట్ ట్రాక్ కోర్టును ఏర్పాటు చేశారని గుర్తు చేశారు. సీబీఐ ఇప్పటికే 11 మంది ఫ్యాకల్టీతో సహా 17 మందిని అరెస్ట్ చేశారని వివరించారు. విద్యార్థుల ఆందోళనను తాము అర్థం చేసుకున్నామని పేర్కొన్నారు. దీనిపై కేంద్ర విద్యాశాఖ మంత్రి ధరేంద్ర ప్రదాన్ క్షమాపణలు చెప్పారని అన్నారు. విద్యార్థుల విద్యా సంవత్సరం నష్టపోకుండా 40 రోజుల్లోనే నీట్ పరీక్షలు మళ్లీ నిర్వహించి.. వాటి ఫలితాలు కూడా ప్రకటించారని వివరించారు. పాకిస్థాన్ నుంచి సోషల్ మీడియా ద్వారా విష ప్రచారం చేస్తూ ఉద్రిక్తతలు సృష్టిస్తున్నారని అన్నారు. అందుకే ఆ దేశానికి చెందిన 480 సోషల్ మీడియా అకౌంట్లను కేంద్రం బ్లాక్ చేసిందని చెప్పారు. ఈ విషయాన్ని అర్థం చేసుకోవాలని విద్యార్థులు, వారి తల్లిదండ్రులను కోరుతున్నానని తెలిపారు. నీట్‌కు, ఆర్టికల్ 370 రద్దుకు సంబంధం ఏమిటి? నీట్‌కు, ఆజాద్ కాశ్మీర్‌కు సంబంధం ఏమిటి? నీట్‌కు బంగ్లాదేశ్, పాకిస్థాన్, నేపాల్, శ్రీలంకకు సంబంధం ఏమిటి? నీట్‌కు సనాతన ధర్మానికి, రాముడికి, సీతమ్మకు సంబంధమేమిటి? అని ఈ సందర్భంగా కేంద్ర మంత్రి బండి సంజయ్ సందేహం వ్యక్తం చేశారు. విద్యార్థులెవరూ దేశ ద్రోహ నినాదాలు చేయబోరని పేర్కొన్నారు. డాక్టర్ కావాలనుకునే విద్యార్థులెవరూ రాళ్లు విసరరని పేర్కొన్నారు. లాఠీలు పట్టుకోరని, మహిళలపై అసభ్యంగా ప్రవర్తించరని అన్నారు. పార్లమెంట్‌లో ఎందుకు చర్చలకు సిద్ధంగా లేరంటూ విపక్షాలను ఆయన సూటిగా ప్రశ్నించారు. చర్చలతో రాద్ధాంతాలు చేసి రాజకీయం చేయడమే వాళ్ల లక్ష్యమని ఆగ్రహం వ్యక్తం చేశారు. నీట్ పేపర్ లీకై రెండు నెలలు దాటినా కాంగ్రెస్, ప్రతిపక్షాలు ఏనాడూ దీనిపై పెదవి విప్పలేదని చెప్పారు. కాక్రోచ్ పార్టీ ధర్నాలతో మొన్న సడెన్‌గా ప్రధాని నివాసాన్ని ముట్టడించేందుకు కాంగ్రెస్ కుట్ర చేసిందని ఆరోపించారు. నీట్ సమస్య పరిష్కారం, విద్యార్థుల భవిష్యత్తుపై ఇండియా కూటమికి ఆలోచనే లేదని చెప్పుకొచ్చారు. మోదీని దించి కాంగ్రెస్ ఎంపీ రాహుల్‌ను ప్రధానిని చేయడమే వాళ్ల ఏకైక లక్ష్యమని అన్నారు. అందుకోసమే ప్రధాని, హోం, విద్యా శాఖ మంత్రి రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తున్నారని పేర్కొన్నారు. అయినా కాంగ్రెస్ చేస్తే సంసారం... ఇతరులు చేస్తే వ్యభిచారమా? అని విపక్ష తీరు పట్ల తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. పంజాబ్‌లో ఆప్ ప్రభుత్వ హయాంలో ప్లస్ 2 పేపర్ లీకైతే కేజ్రీవాల్ సారీ చెప్పారా? సీఎంతో రాజీనామా చేయించారా ? అని ఆ పార్టీ నేతలను ప్రశ్నించారు. కర్నాటకలో టెన్త్ క్లాస్, పీయూసీ పేపర్ లీకైతే సీఎంతో, విద్యాశాఖ మంత్రితో రాజీనామా చేయించారా? అని కాంగ్రెస్ నేతలను ఆయన నిలదీశారు. ఉత్తరప్రదేశ్‌లో ములాయం సింగ్, అఖిలేష్ యాదవ్ ప్రభుత్వ హయాంతో ఎన్నోసార్లు పేపర్ లీక్ అయ్యాయని గుర్తు చేశారు. మరి వారు రాజీనామా ఎందుకు చేయలేదంటూ విపక్షాలను బల్లగుద్ది ప్రశ్నించారు. పశ్చిమ బెంగాల్‌లో టీచర్ రిక్రూట్‌మెంట్ టెస్ట్ పేపర్ లీకైతే నాటి సీఎం మమతా బెనర్జీ రాజీనామా చేశారా? అని ప్రశ్నించారు. కేరళలో ఎల్‌డీఎఫ్ పాలనలో స్టేట్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ పరీక్షల్లో భారీగా అవకతవకలు జరిగితే పినరయి విజయన్ ఎందుకు సీఎం పదవికి రాజీనామా చేయలేదని అన్నారు.

## సింగరేణి విస్తరణకు ప్రజా ప్రభుత్వం నిర్ణయం

బ్యాటరీ స్టోరేజ్ వ్యవస్థలు పెరిగితే, క్రమంగా థర్మల్ విద్యుత్ మరియు బొగ్గు వినియోగం తగ్గే అవకాశాలు ఉన్నాయని అన్నారు. ఈ నేపథ్యంలో సింగరేణి కేవలం బొగ్గు తవ్వకాలకే పరిమితం కాకుండా ప్రత్యామ్నాయాల వైపు చూడాలని చెప్పారు. కొత్తగూడెంలోని సింగరేణికి కార్యాలయంలో సింగరేణి, జెన్ కో ఉన్నతాధికారులతో నిర్వహించిన ప్రత్యేక సమీక్షా సమావేశంలో ఉప ముఖ్యమంత్రి పాల్గొని మాట్లాడారు. తెలంగాణకు సింగరేణి ఆత్మ వంటిది. 130 ఏళ్ల ఘన చరిత్ర కలిగిన సింగరేణి సంస్థ నిలదొక్కుకోవడానికి ప్రభుత్వం మద్దతుగా ఉంటుందని ఆయన అన్నారు. గతంలో ఉత్పత్తి రంగంలో సింగరేణిది ఏకఛత్రాధిపత్యం ఉండేదన్నారు. ఏ ధర నిర్ణయిస్తే, ఆ ధరకే వినియోగదారులు బొగ్గును కొనుగోలు చేసేవారని ఆ న్నారు. నేడు పరిస్థితి పూర్తిగా మారిపోయిందని చెప్పారు. ప్రైవేటీకరణ విపరీతంగా పెరిగిందన్నారు. కేంద్ర ప్రభుత్వం బొగ్గు గనుల బహిరంగ వేలం విధానాన్ని తీసుకురావడంతో అనేక ప్రైవేట్ సంస్థలు రంగంలోకి వచ్చాయని చెప్పారు. దీనితో ప్రభుత్వరంవ సంస్థలు ప్రైవేట్ వారితో పోటీపడాల్సిన పరిస్థితి ఏర్పడింది. ప్రైవేట్ సంస్థలతో నాణ్యత, నిర్వహణా వ్యయాన్ని తగ్గించుకోవడం, ఉత్తమ సేవల్లో పోటీపడి సింగరేణి స్థానాన్ని నిలబెట్టుకోవాలని అన్నారు. సింగరేణి ఉత్పత్తి చేసే బొగ్గు నాణ్యత విషయంలో ఏమాత్రం అలసత్వం వహించకూడదని అన్నారు. తవ్వకాల సమయంలో బొగ్గులో మట్టి, రాళ్లు కలవకుండా కఠినంగా పర్యవేక్షించాలని అధికారులకు ఆయన సూచనలు చేశారు. బొగ్గు శుద్ధీకరణకు సమర్థవంతంగా నిర్వహించాలని అన్నారు. వేర్వేరు గ్రేడ్ల బొగ్గును సరైన నిష్పత్తిలో ÷-లబెండింగ్ చేసి వినియోగదారులకు నాణ్యమైన బొగ్గును అందించాలన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వానికి ముందుచూపు, సుదీర్ఘ ప్రణాళికలు లేకపోవడం వల్ల సింగరేణి.. వేలంలో పాల్గొని నూతన బొగ్గు బ్లాకులను పొందకలేక పోయిందని అన్నారు. భద్రాద్రి, యాదాద్రి వంటి థర్మల్ పవర్ ఎ÷-లాంట్ల నిర్మాణంలో సరైన ప్రణాళికలు రూపొందించలేదని అన్నారు. వాటికి అవసరమయ్యే బొగ్గు బ్లాకులను కేటాయించుకోవడంలో తీవ్ర నిర్లక్ష్యం వహించారని విమర్శించారు. ఒడిశాలోని నైనీ బ్లాక్, తాడిచర్ల-2 ప్రాజెక్టులపై ఉన్న భూసేకరణ, అటవీ అనుమతుల సమస్యలను కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే వేగవంతం చేసి పరిష్కరించిందని అన్నారు. సింగరేణి అనేది కేవలం ఒక వ్యాపార సంస్థ మాత్రమే కాదు, వేలాది మంది కార్మిక కుటుంబాల జీవితమని అన్నారు. సంస్థ లాభాల్లో ఉంటేనే కార్మికుల భవిష్యత్తు భద్రంగా ఉంటుందని అన్నారు. ప్రతి గని, మైన్ స్థాయిలో మేనేజ్‌మెంట్, కార్మిక సంఘాలు ప్రతి కార్మికుడితో ఓపెన్ చర్చలు ప్రారంభించాలని అన్నారు. సంస్థ మనుగడకు తీసుకోవాల్సిన చర్యలపై వారి నుంచి సలహాలు, సూచనలు స్వీకరించి అందరినీ భాగస్వాములను చేస్తూ ఒక యాక్షన్ ప్లాన్ రూపొందించాలన్నారు.

## జనావాసాల్లోనే ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం

మొత్తం ప్రభుత్వమే భరించనుంది. తొలి దశలో 17 నియోజకవర్గాల్లో 7,680 ప్లాట్లు నిర్మించి ఇచ్చేలా ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేస్తోంది. నిరుపయోగంగా ఉన్న ప్రభుత్వ స్థలాలను వెంటనే గుర్తించి ఇళ్ల నిర్మాణానికి వినియోగించేలా చర్యలు చేపట్టాలని సూచించారు. ఔటర్ రింగ్ రోడ్ లోపల ఉన్న ఖాళీ ప్రభుత్వ భూములపై ప్రత్యేక దృష్టి సారించాలని సీఎం ఆదేశించారు. ఉద్యోగ, ఉపాధి అవకాశాలకు దగ్గరగా ఉండే ప్రాంతాల్లోనే ఇందిరమ్మ ఇళ్లను నిర్మించాలని పేర్కొన్నారు. పోలీస్, రెవెన్యూ, రవాణా శాఖల పరిధిలో ఖాళీగా ఉన్న స్థలాలను గృహ నిర్మాణం కోసం వినియోగించేందుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. ఖాళీ ప్రభుత్వ భూముల గుర్తింపు పక్రియను వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. నిరుపేదలకు నగరానికి చేరువలోనే గృహాల కల్పనపై ప్రభుత్వం దృష్టి సారించిందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. రాజేంద్రనగర్, మహేశ్వరం, శేరిలింగంపల్లి, ఇబ్రహీంపట్నం, మల్కాజిగిరి, నాంపల్లి, ఖైరతాబాద్, జూబ్లీహిల్స్, కార్వాన్, బహదూర్‌పురా, అంబర్‌పేట్, కూకట్‌పల్లి, మేడ్చల్, కుత్బుల్లాపూర్, సనత్‌నగర్, సికింద్రాబాద్ కంటోన్మెంట్, మలక్‌పేట్ నియోజకవర్గాల్లో ఇందిరమ్మ ఇళ్లను నిర్మించనున్నారు. ఈ నియోజకవర్గాల పరిధిలో నిరుపయోగంగా ఉన్న ప్రభుత్వ స్థలాలను గుర్తించే పక్రియను వేగవంతం చేయాలని అధికారులను సీఎం ఆదేశించారు. సమావేశంలో మంత్రులు పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, పొన్నం ప్రభాకర్, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## సిజెపి ఆందోళనలపై ఎలాంటి పిటిషన్లు లేవు

న్యూఢిల్లీ,జూలై24 'చలో పార్లమెంట్' నిరసనల సందర్భంగా పోలీసుల తీరుపై అత్యవసర పిటిషన్ దాఖలు కాగా.. విచారణకు సుప్రీంకోర్టు తిరస్కరిం చిందన్న వార్తలను సీజేఐ జస్టిస్ సూర్య కాంత్ కొట్టిపారేశారు. అవన్నీ తప్పుడు కథనాలని పేర్కొన్నారు. కాక్రోచ్ జనతాపార్టీ (సీజేపీ) ఆందోళనలపై అసలు పిటిషనే దాఖలు కాలేదని అన్నారు. గత రెండు రోజులుగా మీడియా బాధ్యతారాహిత్యంగా ప్రవర్తిస్తోందని ఘాటుగా వ్యాఖ్యానించారు. అత్యవసర పిటిషన్‌ను సీజేఐ విచారణకు స్వీకరించలేదని తప్పుడు వార్తలు ప్రసారం చేస్తోందన్నారు. శుక్రవారం కోర్టు విచారణ ప్రారంభమైన తర్వాత న్యాయవాదులు తమ కేసులను అత్యవసరంగా స్వీకరించాలని విజ్ఞప్తి చేసిన సందర్భంగా సీజేఐ ఈ వ్యాఖ్యలు చేశారు. శుక్రవారం ఉదయం 10 గంటల వరకు సీజేపీ ఆందోళనలకు సంబంధించి ఒక్క పిటిషన్ కూడా దాఖలు కాలేదు. ఈ అంశంపై విచారణ చేపట్టాలని ఎవరో ఒక లాయర్ మాత్రం విజ్ఞప్తి చేశారు. ఓ అభ్యర్థనను పిటిషన్‌గా ఎలా స్వీకరిస్తాం అని సీజేఐ అన్నారు. జులై 20న సీజేపీ చేపట్టిన చలో పార్లమెంట్ ఉద్రిక్తంగా మారిన నేపథ్యంలో అత్యవసరంగా విచారణ చేపట్టాలని న్యాయవాది నరేంద్ర మిశ్రా బుధవారం సుప్రీం కోర్టును అభ్యర్థించారు. పోలీసు దాడులకు సంబంధించి తన వద్ద వీడియో ఆధారాలు కూడా ఉన్నాయని చెప్పారు. ఆందోళనకారుల్లో ఎక్కువ మంది విద్యార్థులే ఉన్నారని, వారి కోసమైనా అత్యవసరంగా విచారణ చేపట్టాలని కోరారు. అయితే, సుప్రీం కోర్టు అందుకు తిరస్కరించినట్లు వార్తలు వచ్చాయి. కోర్టు సమయాన్ని వృథా చేయొద్దని, అలాగే పిటిషనర్ కూడా సమయం వృథా చేసుకోవద్దని సీజేఐ హితవు పలికినట్లు రాసుకొచ్చాయి. నిరసనకారులపై పోలీసు చర్యకు సంబంధించిన వీడియోల గురించి పిటిషనర్ తరఫు న్యాయవాది ప్రస్తావించగా..' మాకు వీడియోలు చూసే సమయం లేదు' అని సీజేఐ అన్నట్లు కూడా కథనాలు వెలువడ్డాయి. మరోవైపు, కోర్టు విచారణలకు సంబంధించిన ఆడియో, వీడియోలను సామాజిక మాధ్యమాల్లో పోస్టు చేయడంపై సుప్రీం కోర్టు నిషేధం విధించింది. ఒక వేళ పోస్టు చేయాలనుకుంటే సుప్రీం కోర్టు లేదా హైకోర్టు రిజిస్ట్రార్ జనరల్స్ నుంచి ముందస్తు అనుమతి తీసుకోవాలని ఆదేశించింది. కోర్టు కార్యకలాపాలను సామాజిక మాధ్యమాల్లో పోస్టు చేయడం వల్ల దుర్వినియోగమవు తున్నాయని పిటిషనర్ తరఫు న్యాయవాది వికాస్ సింగ్ కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. దీనికి సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా కూడా అంగీకరించారు. నియంత్రణ ఉండాల్సిన అవసరం ఉందన్నారు. ఈ అంశంపై పూర్తి వివరణ ఇవ్వాలని కేంద్రానికి సుప్రీం కోర్టు నోటీసులు జారీ చేసింది. ముందస్తు చర్యల్లో భాగంగా నిషేధం విధిస్తున్నట్లు వెల్లడించింది.

## గ్లోబరీనా సంస్థ నిర్వాకంతో 28మంది బలి

- వారందరికి కెటిఆర్ 2 కోట్ల చొప్పున చెల్లించాలి
- బర్త్‌డే రోజయినా అబద్దాలు మాట్లడకుండా ఉండలేదు
- మీడియా సమావేశంలో మండిపడ్డ పిసిసి చీఫ్

హైదరాబాద్,జూలై24 బీఆర్ఎస్ హయాంలో గ్లోబరీనా సంస్థ విద్యార్థుల చావుకు కారణమైందని టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ ఆరోపించారు. 28 మంది విద్యార్థుల ప్రాణాలు పోయేందుకు ఆ సంస్థ కారణం కాదా? అని ప్రశ్నించారు. గాంధీ భవన్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. కనీసం బర్త్‌డే రోజైనా కెటిఆర్ అబద్దాలు మాట్లాడకుండా ఉంటే మంచిదన్నారు. గ్లోబరీనా సంస్థ రిపోర్టును బీఆర్ఎస్ ప్రభుత్వం ఎందుకు బయటపెట్టలేదన్నారు. దీని వెనుక కేటీఆర్ హస్తం ఉన్నట్లు అనుమానాలు ఉన్నాయి. నీట్ పేపర్ లీకైన నెలన్నరకు ఆయన నిద్రలేచారని మహేశ్‌కుమార్‌గౌడ్ విమర్శించారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పుట్టిన రోజు సందర్భంగా టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ శుభాకాంక్షలు తెలిపారు. పుట్టినరోజు నాడైనా కేటీఆర్ నిజాలు మాట్లాడాలని సూచించారు. నల్ల చొక్కాలు వేసుకున్నంత మాత్రాన ప్రజలు నమ్మరన్నారు. కపట ప్రేమలు, నల్లచొక్కా డ్రామాలు నడవవని చెప్పుకొచ్చారు. 'రేవంత్ ఢిల్లీకి వెళ్తే ఏంటి? వెళ్లకపోతే ఏంటి?.. కొడంగల్‌లో నిరసన చేశారు' అని అన్నారు. విద్యార్థుల ఉద్యమంపై కేసీఆర్ ఇప్పటిదాకా ఒక్క స్టేట్‌మెంట్ ఇవ్వలేదని విమర్శించారు. కేసీఆర్ ఎత్తేసిన ధర్నా చౌక్‌లో కేటీఆర్ ధర్నా చేశారని.. ధర్నా చేసే హక్కు ఆయనకు ఎక్కడిదని ప్రశ్నించారు. కేటీఆర్ ముక్కు నేలకు రాసి క్షమాపణ చెప్పాక ధర్నా చేస్తే బాగుంటుందని మహేష్ వ్యాఖ్యానించారు. గత ప్రభుత్వ హయాంలో చనిపోయిన ప్రతి ఒక్కరికీ బీఆర్ఎస్ అకౌంట్ నుంచి రూ.2 కోట్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. 27 మంది విద్యార్థుల మరణానికి కారణం గ్లోబరీనా సంస్థ అని ఆరోపించారు. 2011లో జరిగిన గ్లోబరీనా అంశంలో నివేదిక ఎందుకు బయటపెట్టలేదని ప్రశ్నించారు. 'గ్లోబరీనాపై విచారణకు కేటీఆర్ ఫిర్యాదు చేయాలి. మాకు మేముగా విచారణ చేస్తే కక్ష సాధింపు అంటారు' అని తెలిపారు. బీఆర్ఎస్ హయాంలో పేపర్ లీక్‌లు అందరికీ తెలుసని అన్నారు. ఇసుక వ్యాపారంతో ఎంతోమంది చావులకు కారణం కేటీఆర్ అని ఆరోపించారు. బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు వేర్వేరు కాదని.. రెండూ ఒకటే అనడానికి బలమైన కారణాలు ఉన్నాయని మహేష్ కుమార్ గౌడ్ పేర్కొన్నారు

## బెల్లంపల్లి గురుకుల ఫుడ్ పాయిజన్ ఘటన

హైదరాబాద్,జులై 24 డా. జస్టిస్ షమీమ్ అక్తర్ అధ్యక్షతన ఉన్న తెలంగాణ మానవ హక్కుల కమిషన్ బాలికల గురుకులంలో ఫుడ్ పాయిజన్' వార్తను సుమోటోగా స్వీకరించింది. మంచిర్యాల జిల్లా బెల్లంపల్లిలోని బీసీ బాలికల గురుకుల పాఠశాలలో విద్యార్థినులు ఆహార విషబాధకు గురైన ఘటనపై సమగ్ర నివేదికను సమర్పించాలని మంచిర్యాల జిల్లా కలెక్టర్‌ను కమిషన్ ఆదేశించింది. ఈ కేసును నివేదిక కోసం ఆగస్ట్ 25కు వాయిదా వేసింది.

THARANGALU DAILY NEWS

శనివారం, 25 జూలై, 2026

జాతీయ దిన పత్రిక

తరంగాలు

# ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేసిన కలెక్టర్ డాక్టర్ సత్య శారద





**నర్సంపేట ప్రతినిధి, జులై :24( తరంగాలు)** ఖానాపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆసుపత్రి నూతన భవన పునర్నిర్మాణం మరియు మౌలిక వసతుల కల్పనపై ప్రధానంగా ఈ పర్యటన సాగింది.ఈ తనిఖీ కార్యక్రమంలో ఇన్చార్జ్ జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ ఐ. ప్రకాష్, ఖానాపురం మెడికల్ ఆఫీసర్, పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్ అధికారులు, పీఆర్ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.ప్రస్తుతం ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిసరాలనంతా పరిశీలించిన జిల్లా కలెక్టర్, పాత భవనాన్ని పూర్తిగా తొలగించి దాని స్థానంలో నూతన భవన నిర్మాణపనులను ప్రారంభించాలని, అందుకు కావలసిన చర్యలు తీసుకోవాలని పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్ అధికారుల ను ఆదేశించారు.కొత్త భవనం పూర్తయ్యే వరకు ప్రజలకు వైద్య సేవల్లో ఎలాంటి అంతరాయం కలగ కుండా ఉండటానికి, ఆసుపత్రికి పక్కనే ఖాళీగా ఉన్న బీసీ హాస్టల్ భవనాన్ని కలెక్టర్ పరిశీలించారు. బీసీ హాస్టల్ భవనంలో చిన్నచిన్న మరమ్మత్తు లు, పరిసరాల శుభ్రత పనులు చేపట్టడానికి ఎంత ఖర్చుఅవుతుందో అంచనా తయారు చేసి నివేదిక సమర్పించాలని పీఆర్ శాఖ ఇంజనీర్లను కలెక్టర్ ఆదేశించారు. అంచనాలు రాగానే మరమ్మత్తు లు పూర్తి చేసి, ఆసుపత్రిని తాత్కాలికంగా అక్కడికి తరలించి నూతన భవన నిర్మాణం ప్రారంభిస్తామని తెలిపారు.పరిశీలనలో భాగంగా ఆసుపత్రిలోని వ్యాక్సిన్ స్టోర్ రూమ్, మందుల నిల్వలు, హాజరు రిజిస్టర్లను జిల్లా కలెక్టర్ క్షుణ్ణంగా తనిఖీ చేసి, సిబ్బందికి పలు సూచనలు చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదతో పాటు ఇన్చార్జ్ డిఎమ్హెచ్ఓ డాక్టర్ ఐ. ప్రకాష్, ఖానాపురం వైద్యాధికారి డా.జ్యోతి, పంచాయతీ రాజ్ శాఖ ఇంజనీర్లు, తహసీల్దార్ నంగునూరి రమేష్, ఇతర ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

# 26న వురిమళ్ల సునంద ఉద్యోగ విరమణ ఆత్మీయ కలయిక



**తరంగాలు ఖమ్మం జిల్లా బ్యూరో :** జూలై 26న ప్రముఖ రచయిత వురిమళ్ల సునంద ఉద్యోగ విరమణ ఆత్మీయ కలయిక కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు వురిమళ్ల ఫౌండేషన్ వ్యవస్థాపకులు భోగోజు ఉపేందర్‌రావు,అక్షరాల తోవ సాహిత్య సంస్థ నిర్వాహకులు నామా పురుషోత్తం, దాసురోజు శ్రీనివాస్, రాచమళ్ల ఉపేందర్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఖమ్మంలోని బోడేపూడి విజ్ఞాన కేంద్రంలో ఆదివారం ఉదయం 10 గంటలకు ఈ కార్యక్రమం జరుగుతుందని తెలిపారు.ఉపాధ్యాయురాలిగా, పాఠ్య పుస్తక రచయితగా,బాలసాహితీవేత్తగా, రచయితగా వురిమళ్ల సునంద పేరొందారని తెలిపారు. తను పని చేసిన ప్రతి పాఠశాలలో ప్రతిభ చూపిన విద్యార్థులను ప్రోత్సహిస్తూ తన సోదరి జ్ఞాపకార్థం బహుమతులు అందచేసేవారని,బాలకవులను తయారు చేశారని పేర్కొన్నారు. అనేక మార్లు విద్యార్థుల్లో దాగి వున్న సాహిత్య ప్రతిభను వెలికి తీసి వారి రచనలను తన సొంత ఖర్చుతో పుస్తకాలుగా ముద్రించారని తెలిపారు. వురిమళ్ల ఫౌండేషన్‌ను స్థాపించి అటు బాలసాహిత్యాన్ని, ఇటు వర్ధమాన కవులను పోత్సహిస్తూ సాహితీ సేవ చేస్తున్నారని పేర్కొన్నారు. గత 8 సంవత్సరాలుగా వురిమళ్ల పద్మజ, వురిమళ్ల శ్రీరాములు స్మారకార్థం అంతర్జాతీయ స్థాయిలో కవితల, కథల పోటీలు నిర్వహించి నగదు బహుమతులు అందజేయడమే గాకుండా విజేతల రచనలను పుస్తకాలుగా ముద్రించారని తెలిపారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని లబ్ధిప్రతిష్టులైన సాహితీ వేత్తలకు భోగోజు సముద్రమ్మ-పురుషోత్తం స్మారక పురస్కారం అందచేస్తూ అందరి మన్ననలు పొందుతున్నారని తెలిపారు. అటు ఉపాధ్యాయురాలిగా, ఇటు సాహితీవేత్తగా వురిమళ్ల సునంద ఎనలేని సేవలు చేసి కీర్తిప్రతిష్టలు పొందారని, ఆమెతో ఉన్న అనుబంధాన్ని నెమరువేసుకునేందుకు ఈ కార్యక్రమానికి సాహితీవేత్తలు, ఉపాధ్యాయులు, సాహిత్యాభిమానులు, కవులు, రచయితలు హాజరై జయప్రదం చేయాలని నిర్వాహకులు కోరారు.

# ప్రధాని మోడీ వెంటనే రాజీనామా చేయాలి

- బి.ఎస్.పి.జిల్లా అధ్యక్షులు
- బుర్ర ఉపేందర్ సాహూ



**తరంగాలు ఖమ్మం జిల్లా బ్యూరో :** నీట్ పరీక్ష పత్రాల లికేజికీ నైతిక బాధ్యత వహిస్తూ ప్రధాని మోడీ వెంటనే రాజీనామా చేయాలని బహుజన్ సమాజ్ పార్టీ ఖమ్మం జిల్లా అధ్యక్షులు బుర్ర ఉపేంద్ర సాహు డిమాండ్ చేశారు.ఢిల్లీ లో విద్యార్థుల పై పోలీసుల లాఠి ఛార్జ్ నీ వ్యతిరేకిస్తూ బహుజన్ సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో ఖమ్మం నగరంలోని అంబేద్కర్ సెంటర్లో నిరసన ప్రదర్శన నిర్వహించారు.జిల్లా అధ్యక్షులు బుర్ర ఉపేంద్ర సాహు ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ నీట్ పరీక్ష పత్రాల లికేజి వల్ల లక్షలాది మంది విద్యార్థుల జీవితాలు రోడ్డున పడ్డాయని, అనేకమంది విద్యార్డులు మళ్ళీ సీటు రాదేమోననే భయం తో ఆత్మహత్యలు చేసుకున్నారని అన్నారు. దేశంలో విద్యా వ్యవస్థ భ్రష్టు పట్టిందని అన్నారు.తక్షణమే విద్యా శాఖా మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని అన్నారు.దేశంలో ఏ పోటీ పరీక్షలు జరిగినా,ఉద్యోగ అర్హత పరీక్షలు జరిగినా ఆ పరీక్ష పత్రాలు లీక్ అవుతున్నాయని, బజార్లో, జిరాక్స్ సెంటర్ లలో పరీక్ష పత్రాలు అమ్ముకుంటున్నారని అన్నారు. ఈ విధంగా పరీక్ష పత్రాలు అమ్ముకోవడం వలన కష్ట పడి చదివిన పేద విద్యార్థులు చివరికి ఆత్మహత్యలు చేసుకుంటున్నారని అన్నారు. విద్యార్థుల జీవితాలను బలితీసుకుంటున్న దేశ ప్రధాని నరేంద్ర మోడీ, విద్యా శాఖా మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ వెంటనే రాజీనామా చేయాలని అన్నారు. ఢిల్లీ లో లక్షలాది మంది విద్యార్థులు తమకి న్యాయం చేయాలని, విద్యాశాఖా మంత్రి రాజీనామా చేయాలని శాంతియుత నిరసన తెలుపుతుంటే ఢిల్లీ పోలీసులు పోలీసుల ముసుగులో ఉన్న ఆర్. ఎస్. ఎస్. గుండాలు విద్యార్థులపై లాఠి ఛార్జ్ చేయడం దారుణం అన్నారు.పోలీసులు జరిపిన దాడిలో ఓ విద్యార్థిని తీవ్రంగా గాయపడి మరణించడం అత్యంత బాధాకరం అన్నారు. ఓ పక్క విద్యార్థుల ప్రాణాలు పోతున్నా ప్రధాని పట్టించుకోక పోవడం సిగ్గుచేటు అన్నారు.ఇప్పటికైనా ప్రధాని,విద్యాశాఖా మంత్రి ఇద్దరూ వెంటనే తమ పదవులకు రాజీనామా చేయాలని అన్నారు. సుప్రీం కోర్ట్ ఈ వ్యవహారాన్ని సుమెటో గా తీసుకొని విచారణ జరిపి బాద్యులపై కఠిన చర్యలు తీసుకొని విద్యార్థులకు న్యాయం చేయాలి అన్నారు. ఈ కార్యక్రమంలో జోనల్ ఇంచార్జ్ కర్రి కృష్ణ, పార్లమెంట్ ఇంచార్జ్ చెరుకుపల్లి నాగేశ్వరరావు,సీనియర్ నాయకులు పల్లెపోగు విజయ్ కుమార్,జిల్లా నాయకులు మిరియాల నాగరాజు,బి.ఉపేందర్, దారెల్లి రమేష్,కారుమంచి నాగరాజు,రావురి రమేష్, వెన్నబోయిన రమేష్, నల్లగట్టు సతీష్, కొమ్ము పూలే, మంద అర్జున్, ఈదర చంటిబాబు, రాజారత్నం,దాసరి రాజశేఖర్, బంక వీరభద్రం, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# పారిశుధ్యం పై దృష్టి సారించండి

- బాలాజీ నగర్ పంచాయతీ ప్రజలు
- ఇళ్లలోకి పాములు వస్తున్నాయని తెలిపిన పట్టించుకోని వైనం



**ఇల్లందు ప్రతినిధి జులై 24,( తరంగాలు) :** ఇల్లందు మండలం బాలాజీ నగర్ పంచాయతీలో పారిశుధ్యం పై దృష్టి సారించాలని పంచాయతీ ప్రజలు కోరుతున్నారు. వర్షకా ల సీజన్ కావడంతో రోడ్లకు ఇరువైపులా పిచ్చి మొక్కలు విపరీతంగా పెరిగి నడిచేందుకు వీలు లేకుండా తయారైందని ఇళ్లలోకి పాములు వస్తున్నా యని తెలిపారు. పరిసరాల పరిశుభ్రత పై వాలంటరీల సహాయంతో ఇంటింటికి వెళ్లి అవగాహన కల్పించాలని, అలాగే దోమల మందు పాగింగ్ మెయిన్ రోడ్లలోనే చేస్తున్నా రని గల్లీలో చేయట్లేదని అన్నారు. ముఖ్యంగా ఇళ్ల మధ్యలో పాతబడ్డ ఇల్లుల వల్ల అనేక ఇబ్బందులు ఎదుర్కోవా ల్సి వస్తుందని, వాటిలో చెట్లు విపరీతంగా పెరిగి భయానకం గా తయారయ్యాయని, ఆ ఇళ్లలో నుండి పాములు ఎక్కువగా సంచరిస్తున్నాయని ఆ ఇంటి యజమానులకు పంచాయతీ నుండి నోటీసులు అందించి శుభ్రపరిచే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. పంచాయితీ అధికారి పంచాయతీ ఆఫీసుకే పరిమితమైతే ఎలా పంచాయితీలోని ప్రజా సమస్యలపై స్పందించాలంటూ ప్రశ్నించారు....? ప్రధానంగా పంచాయితీలో కోతుల బెడద ఎక్కువగా ఉందని వాటిని పట్టించేందుకు చర్యలు చేపట్టాలని పంచాయతీ అధికారిని, పాలకవర్గాన్ని కోరారు.



# భూ రీ-సర్వేను వందశాతం పారదర్శకంగా నిర్వహిస్తున్నాం

- జిల్లా కలెక్టర్ దివాకర.టిఎస్
- సంబంధిత రైతుల సమక్షంలోనే సరిహద్దుల నిర్ధారణ
- భవిష్యత్తులో ఎలాంటి భూ వివాదాలు తలెత్తకుండా ప్రతి అంశాన్ని నిబంధనల ప్రకారం నమోదు బేతుపల్లి భూ రీ-సర్వే ప్రక్రియను ఎమ్మెల్యే కు వివరించిన జిల్లా కలెక్టర్



**తరంగాలు ఖమ్మం జిల్లా బ్యూరో :** రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న భూ రీ-సర్వే కార్యక్రమాన్ని ఖచ్చితంగా నిబంధనలకు అనుగుణంగా పారదర్శకంగా నిర్వహిస్తున్నామని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ అన్నారు. గురువారం సత్తుపల్లి తహసీల్దారు కార్యాలయంలో సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ తో కలిసి మండల సర్వేయర్లు, లైసెన్స్ సర్వేయర్లు, రెవెన్యూ సిబ్బంది ప్రత్యేక బృందాలుగా బేతుపల్లి గ్రామంలో నిర్వహిస్తున్న భూ రీ-సర్వే వివరాలను కంప్యూటర్ లో చేసే డిజిటలైజేషన్ ప్రక్రియను పరిశీలించారు. క్షేత్రస్థాయిలో భూ సర్వే ప్రక్రియ,సేకరించిన సమాచారాన్ని డిజిటల్ రికార్డుల్లో నమోదు చేస్తున్న తీరును క్షుణ్ణంగా ఎమ్మెల్యే కు కలెక్టర్ వివరించారు. రోజుకు 10 బృందాలతో సూమరు 300 ఎకరాల భూ రీసర్వే చేస్తున్నామని, రైతులు,స్థానిక ప్రజాప్రతినిధులు సహకరించాలని కోరారు.
ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ,.. రీ-సర్వేలో ప్రతి దశను నిబంధనలకు లోబడి, పూర్తి ఆధారాలతో నమోదు చేస్తున్నామని, సర్వే సమయంలో సేకరించిన ప్రతి వివరాన్ని భూ యజమానులు, రైతుల సమక్షంలో ధ్రువీకరించి,పంచనామ చేసిన సమాచారం, భూ హద్దులు,సర్వే నంబర్లు, విస్తీర్ణం,యాజమాన్య వివరాలు తదితర అంశాల్లో ఎలాంటి పొరపాట్లు జరగకుండా ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నామని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన భూ రీ-సర్వేతో భూముల హద్దులు శాస్త్రీయంగా నిర్ధారించబడి, భూ రికార్డులు నవీకరించబడతాయని అన్నారు. రైతులకు స్పష్టమైన యాజమాన్య హక్కులు, పారదర్శక భూ రికార్డులు అందుబాటులోకి రావడంతో పాటు వంద శాతం భూ వివాదాల పరిష్కారానికి ఇది దోహదపడుతుందని అన్నారు. ప్రతి భూ రీ-సర్వే సమయంలో సంబంధిత రైతు వద్ద ఉన్న పట్టాదారు పాస్‌బుక్, పాత పహాణీలు, రిజిస్ట్రేషన్ పత్రాలు, సాగుకు సంబంధించిన ఇతర ఆధారాలు వంటి అన్ని పత్రాలు సర్వే నోటీసు అందించినట్లు రసీదు తీసుకోవడం, ఫోటోలతో కూడిన పంచనామా తయారు చేయడం, ఆధార్ కార్డు, మొబైల్ నంబర్ నమోదు చేయడం వంటి ప్రక్రియలను పూర్తి చేస్తున్నామని తెలిపారు.భూ సర్వే పూర్తయిన వెంటనే రైతు సమక్షంలోనే కొలతల వివరాలను వివరిస్తూ అవసరమైతే రైతు అభ్యర్థన మేరకు మరోసారి కొలతలు తీసి సందేహాలను నివృత్తి చేస్తున్నామని, రైతుకు వచ్చిన విస్తీర్ణాన్ని స్పష్టంగా తెలియజేసి,అతని అంగీకారంతో సంతకం తీసుకుంటున్నామని అన్నారు. ఇలా పారదర్శకంగా వ్యవహరిస్తూన్నాం కాబట్టి రీ-సర్వేపై ప్రజల్లో విశ్వాసం పెరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో కల్లూరు సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్, సత్తుపల్లి తహసీల్దారు సత్యనారాయణ, సర్వేయర్లు, రెవెన్యూ అధికారులు, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

జాతీయ దిన పత్రిక
తరంగాలు
THARANGALU DAILY NEWS
శనివారం, 25 జూలై, 2026


# కేంద్ర ప్రభుత్వ పాలన, మోడీ మొండి వైఖరితో విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటం

- కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు- శాఖమూరి హరిబాబు
- కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ తక్షణమే రాజీనామా చేయాలి.
- ప్రాథమిక సహకార సంఘం చైర్మన్- వల్లె శ్రీను




**నర్సంపేట ప్రతినిధి, జులై :24( తరంగాలు)** నీట్ పేపర్ లీకేజీ అంశంపై న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ విద్యార్థులు వారి హక్కుల కోసం శాంతి యుతంగా జంతర్ మంతర్ వద్ద నిరసన తెలియజేస్తూ ఉన్న విద్యార్థులపై కేంద్ర పోలీసు బలగాలు దాడి చేసి, భాష్పవాయువు ప్రయోగించి, ఒక విద్యార్థిని చావుకు కారణం కాగా విద్యార్థుల నిరసనకు మద్దతు తెలుపుతూ లోక్ సభ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ విద్యార్థులకు మద్దతుగా నిరసన కార్యక్రమంలో పాల్గొనడానికి రావడంతో కేంద్ర పోలీసు బలగాలు రాహుల్ గాంధీ పై దాడి చేయడం, అరెస్ట్ చేయడాన్ని ఖండిస్తూ నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి ఆదేశాలతో ఖానాపురం మండల కేంద్రంలోని క్రింది బస్టాండ్ సెంటర్ నుండి గ్రామం చివరి వరకు నిరసన ర్యాలీ మరియు ధర్నా కార్యక్రమం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శాఖమూరి హరిబాబు ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ ధర్నా కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షుడు శాఖమూరి హరిబాబు,ప్రాథమిక సహకార సంఘం చైర్మన్ వల్లె శ్రీను మాట్లాడుతూ విద్యార్థుల భవిష్యత్తుకు సంబంధించిన అత్యంత కీలకమైన నీట్ పేపర్ లీకేజీ అంశంపై కేంద్ర ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తూ విద్యార్థుల పక్షాన రాహుల్ గాంధీ పోరాటం చేస్తున్నారని అన్నారు. అలాంటి నాయకుడిని అరెస్టు చేయడం ప్రజాస్వామ్య స్ఫూర్తి కి విరుద్ధమని, ప్రజాస్వామ్యాన్ని కాపాడేందుకు విద్యార్థుల భవిష్యత్తు కోసం అన్యాయానికి వ్యతిరేకంగా జరుగుతున్న పోరాటాన్ని అణచివేయడం సిగ్గుచేటని విమర్శించారు. గత 12 ఏళ్ల బిజెపి పాలనలో వరుసగా పేపర్ లీకులు, కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాల నియామకాలలో అవకతవకలు జరుగుతున్నాయని ఆరోపించారు. నీట్ పేపర్ లీకేజీ వ్యవహారానికి కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ పూర్తి బాధ్యత వహించి వెంటనే రాజీనామా చేయాలని, అలాగే కేంద్ర ప్రభుత్వం ఆయనను మంత్రి పదవి నుండి తప్పించి నీట్ పేపర్ లీకేజీ పై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుని విద్యార్థులకు న్యాయం చేయాలని, లోక్ సభ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ కి తక్షణమే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల గ్రామ పార్టీ అధ్యక్షులు, కార్యదర్శులు, వివిధ గ్రామాల సర్పంచులు, మండల ముఖ్య నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ముడిగవారి గుంపుకు రోడ్డు వెయ్యండి మహాప్రభో

- ప్రభుత్వాలు మారిన తప్పని తిప్పలు



**ఇల్లందు ప్రతినిధి జులై 24, ( తరంగాలు) :** ఇల్లందు మండలం తిలక్ నగర్ గ్రామపంచాయతీ పరిధిలోని పాత పూసపెల్లి కొత్త పూసపెల్లి మధ్యన ఉన్న ముడిగే వారి గుంపుకు రోడ్డు సౌకర్యం లేక అనేక ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని వాపోయారు. వర్షాకాలం వస్తే మండల కేంద్రంతో సంబంధాలు తెగిపోయి గుంపులో నివసించే ప్రజలు బాహ్య ప్రపంచంతో సంబంధాలు కోల్పోతున్న పరిస్థితి అంటున్నారు.స్థానిక మండల అభివృద్ధి అధికారి కి సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ముడిగ వారి గుంపు వాసులు వినతి పత్రాన్ని అందించారు. తమ గ్రామానికి వర్షం కురిస్తే రాకపోకలు నిలిచిపోయి విద్యార్థులు బడికి వెళ్లడం గాని,ప్రజలు వైద్య సౌకర్యం, కిరాణా సరుకులు తేవడానికి గాని పోవడానికి రహదారి లేకపోవడం వల్ల బాహ్య ప్రపంచం తెలియకుండా ఉండాల్సిన పరిస్థితులు నెలకొంటున్నాయని తెలిపారు. అందుచేత ముడిగ వారి గుంపుకు రహదారి సౌకర్యం ఏర్పాటు చేయాలని సీపీఎం జిల్లా నాయకులు అబ్దుల్ నబీ ఎంపీడీవో కి వినతి పత్రం అందించే సందర్భంలో తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కమిటీ నాయకులు మన్యం మోహన్ రావు, ముడిగ రాములు, ముడిగ సీత, కృష్ణకుమారి, సత్యనారాయణ, లక్ష్మీనారా యణ, సుగుణ, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## నీట్ పరీక్ష లీకేజీపై నిరసనగా ఎమ్మెల్యే ధర్నా

- కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ వెంటనే రాజీనామా చేయాలి - ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు



**పర్వతగిరి,తరంగాలు (జులై 24):** నీట్ పరీక్ష ప్రశ్నాపత్రాల లీకేజీని నిరసిస్తూ, అందుకు బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్,ప్రధాని నరేంద్ర మోదీ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మహమ్మద్ అయూబ్ ఆధ్వర్యంలో పర్వతగిరి మండల కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్ వద్ద నిర్వహించిన ధర్నాలో వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు పాల్గొని కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ...ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద శాంతియుతంగా నిరసన తెలుపుతున్న కాంగ్రెస్ అగ్రనేతలు రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీతో పాటు విద్యార్థులపై జరిగిన దాడులు అక్రమ అరెస్టులు, లాఠీ చార్జీలను తీవ్రంగా ఖండించారు. కేంద్ర ప్రభుత్వం పరీక్షల నిర్వహణలో పూర్తిగా విఫలమైందనీ, పరీక్ష వ్యవస్థపై ప్రజల్లో ఏర్పడిన అనుమానాలను వెంటనే నివృత్తి చేయాలని డిమాండ్ చేశారు. నీట్ ప్రశ్నాపత్రం లీకేజీ వల్ల ఎంతో మంది విద్యార్థులు మరణించారని, దీనికి బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని, దీనిపై కేంద్ర ప్రభుత్వం స్పందించకపోవడం దారుణమని,విద్యార్థులపై దాడి చేసిన వారిపై కఠినచర్యలు తీసుకోవాలని కోరారు. దేశంలో ప్రజాస్వామ్య వ్యవస్థ గాడి తప్పిందని,ప్రశ్నపత్రం లీక్ పై లక్షలాది మంది విద్యార్థులు ఆందోళన చేపడితే, మోడీ సర్కార్ లాఠీలు,రబ్బర్ బుల్లెట్లు, టియర్ గ్యాస్ ప్రయోగించడాన్ని తీవ్రంగా ఖండించారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షురాలు సావిత్రి,సర్పంచుల ఫోరం అధ్యక్షులు వెంకటేశ్వర రావు,చౌటపల్లి సొసైటీ చైర్మెన్ గొర్రె దేవేందర్,ఏనుమాముల మార్కెట్ డైరెక్టర్ గొడుగు బిక్షపతి,మాజీ జడ్పీటీసీ బానోత్ సింగులాల్,సీనియర్ నాయకులు మాజీ జడ్పీటీసీ మెడిశెట్టి రాములు,జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు పిన్నింటి అనిల్ రావు,పర్వతగిరి సర్పంచ్ శంకర్,గ్రామ శాఖ అధ్యక్షులు రాంచందర్,నియోజకవర్గ,మండల,గ్రామ సీనియర్ నాయకులు,కార్యకర్తలు మహిళలు,తదితరులు పాల్గొన్నారు.



# విద్యా సంస్థల బంద్ విజయవంతం





- కేంద్ర ప్రభుత్వం విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటం ఆడటం మానుకోవాలి -- విద్యార్థి సంఘాల హెచ్చరిక..
- ఎన్ ఎస్ యు ఐ మండల అధ్యక్షులు ఎడ్ల సందీప్
- యు ఎస్ ఎఫ్ ఐ జిల్లా కార్యదర్శి యాకన్న రాథోడ్..లి
- లియూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు తాటికాయల రాజేందర్
- యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి మొగిళిపాక ఉదయ్ కిరణ్

**జఫర్గడ్ ప్రతినిధి, జులై 24,(తరంగాలు):** ఎన్ యస్ యు ఐ , యు యస్ యఫ్ ఐ , యూత్ కాంగ్రెస్ విద్యార్థి సంఘాల సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన రాష్ట్రవ్యాప్త విద్యాసంస్థల బంద్ పిలుపులో నేడు జఫర్గఢ్ మండల కేంద్రంలో బంద్ విజయవంతంగా జరిగింది. మండల కేంద్రంలోని ప్రభుత్వ, ప్రైవేట్ ప్రభుత్వ పాఠశాలలు , జూనియర్ కళాశాలలు, ఇతర విద్యాసంస్థల విద్యార్థులు స్వచ్ఛందంగా బంద్‌కు మద్దతు తెలుపుతూ పెద్ద ఎత్తున పాల్గొన్నారు.ఈ సందర్భంగా విద్యార్థి సంఘాల నాయకులు మాట్లాడుతూ, దేశంలో విద్యార్థుల భవిష్యత్తును నిర్ణయించే పరీక్షా వ్యవస్థ పూర్తిగా గందరగోళంగా మారిందని, వరుసగా జరుగుతున్న పరీక్షల అవకతవకలు, పేపర్ లీకులు, అక్రమాలు లక్షలాది మంది విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. కష్టపడి చదివి పరీక్షలకు సిద్ధమవుతున్న విద్యార్థులు మానసిక ఒత్తిడికి గురవుతున్నారని, అనేక మంది తీవ్ర నిరాశకు లోనవుతున్నారని అన్నారు.దేశవ్యాప్తంగా పరీక్షల నిర్వహణలో పారదర్శకత లేకపోవడం, నిర్లక్ష్యం కారణంగా విద్యార్థులు తీవ్రంగా నష్టపోతున్నారని పేర్కొన్నారు. పరీక్షా వ్యవస్థపై విద్యార్థులకు నమ్మకం కల్పించడంలో కేంద్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఆరోపించారు.ఇటీవల ఢిల్లీలో తమ న్యాయమైన డిమాండ్ల కోసం శాంతియుతంగా నిరసన తెలుపుతున్న విద్యార్థులపై జరిగిన దాడులను తీవ్రంగా ఖండించారు. ప్రజాస్వామ్య దేశంలో విద్యార్థులు తమ సమస్యలను చెప్పుకునే హక్కు ఉందని, వారిపై బలప్రయోగం చేయడం అత్యంత దురదృష్టకరమని పేర్కొన్నారు. ఈ ఘటనపై నిష్పక్షపాతంగా, పారదర్శకంగా విచారణ జరిపించి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.అలాగే నీట్ పరీక్షల్లో జరిగిన పేపర్ లీక్ ఘటనల వల్ల విద్యార్థులు, వారి కుటుంబాలు తీవ్ర మానసిక వేదనకు గురయ్యారని అన్నారు. ఈ పరిణామాల నేపథ్యంలో ప్రాణాలు కోల్పోయిన విద్యార్థుల కుటుంబాలకు ఒక్కొక్కరికి రూ.1 కోటి నష్టపరిహారం ప్రకటించాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇలాంటి ఘటనలు మళ్లీ పునరావృతం కాకుండా శాశ్వత చర్యలు తీసుకోవాలని కోరారు.పరీక్షల నిర్వహణలో పూర్తిగా విఫలమైన నీట్ ను వెంటనే రద్దు చేసి,పారదర్శకత,జవాబుదారీతనం, సాంకేతిక భద్రతతో కూడిన కొత్త పరీక్షా వ్యవస్థను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.ఈ పరిస్థితులకు రాజకీయ, పరిపాలనా బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ వెంటనే తన పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. దేశవ్యాప్తంగా లక్షలాది మంది విద్యార్థుల భవిష్యత్తును ప్రమాదంలోకి నెట్టిన ప్రభుత్వ వైఫల్యాలకు బాధ్యత వహించాల్సిందేనని పేర్కొన్నారు. అదేవిధంగా వి బి యస్ ఎ బిల్లును వెంటనే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. విద్యార్థుల ప్రయోజనాలకు విరుద్ధంగా ఉన్న ఎలాంటి చట్టాలు, విధానాలను విద్యార్థి సమాజం అంగీకరించదని స్పష్టం చేశారు.కేంద్ర ప్రభుత్వం విద్యా రంగాన్ని బలోపేతం చేయడానికి తగిన బడ్జెట్ కేటాయించాలని, ఖాళీగా ఉన్న అధ్యాపక పోస్టులను భర్తీ చేయాలని, ప్రభుత్వ విద్యాసంస్థలను బలోపేతం చేయాలని, విద్యార్థులకు నాణ్యమైన విద్య అందేలా చర్యలు తీసుకోవాలని కోరారు. అదే విధంగా రాష్ట్ర ప్రభుత్వం కూడా విద్యాసంస్థలు ఎదుర్కొంటున్న సమస్యలైన స్కాలర్‌షిప్‌లు, ఫీజు రీయింబర్స్‌మెంట్, వసతి గృహాల సమస్యలు, మౌలిక సదుపాయాల కొరత వంటి అంశాలను అత్యవసరంగా పరిష్కరించాలని డిమాండ్ చేశారు.ఈ బంద్‌కు మండలంలో విద్యార్థులు, అధ్యాపకులు,ప్రజాస్వామ్యవాదులు, సామాజిక సంఘాలు, యువజన సంఘాలు మద్దతు తెలపడం పట్ల ఎన్ యస్ యు ఐ ,యు యస్ యఫ్ ఐ , యూత్ కాంగ్రెస్ నాయకులు కృతజ్ఞతలు తెలిపారు. విద్యార్థుల హక్కుల కోసం తమ పోరాటం నిరంతరం కొనసాగుతుందని, ప్రభుత్వం స్పందించకపోతే మరింత ఉధృతమైన ప్రజాస్వామ్య ఉద్యమాలకు సిద్ధమవుతామని హెచ్చరించారు.ప్రధాన డిమాండ్లుఢిల్లీలో విద్యార్థులపై జరిగిన దాడులపై పారదర్శకంగా విచారణ జరిపించాలి.నీట్ పేపర్ లీక్ కారణంగా ప్రాణాలు కోల్పోయిన విద్యార్థుల కుటుంబాలకు రూ.1 కోటి నష్టపరిహారం అందించాలి. కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ వెంటనే రాజీనామా చేయాలి.ఎన్ టి ఎ ను రద్దు చేయాలి.వీబీయస్ ఎ బిల్లును వెంటనే వెనక్కి తీసుకోవాలి.కేంద్ర ప్రభుత్వం మరియు రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థుల సమస్యలను అత్యవసరంగా పరిష్కరించాలి-విద్యార్థుల భవిష్యత్తును కాపాడే పారదర్శకమైన పరీక్షా విధానాన్ని అమలు చేయాలి. విద్యా రంగాన్ని బలోపేతం చేసి విద్యార్థులకు నాణ్యమైన విద్య అందేలా చర్యలు తీసుకోవాలి.విద్యార్థుల హక్కుల కోసం పోరాటం కొనసాగుతుంది.విద్యార్థుల భవిష్యత్తు పరిరక్షణే మా లక్ష్యం అని అన్నారు.ఈ కార్యక్రమంలో యు యస్ యఫ్ ఐ జిల్లా నాయకులు అర్జున్,మండల నాయకులు బన్నీ,రాజేష్,హర్షిత, జేస్వంత్,ఎన్ యస్ యు ఐ యూత్ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## మహిళలు ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి -ఎంపీడీవో శంకర్ నాయక్



**పర్వతగిరి,తరంగాలు (జులై 24):** మండలంలోని సోమారం, దౌలత్ నగర్, ఏనుగల్లు, దూప తండా గ్రామాల్లో ఆయా సమైక్య సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించిన వార్షిక మహాసభల్లో ఎంపీడీవో శంకర్ నాయక్, ఏపిఎం రాజీరు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ..మహిళలు ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలను సద్వినియోగం చేసుకొని, ఆర్థిక ప్రగతి సాధించాలని,ఇంటింటికి ఇంకుడు గుంత, పంట పంటకు పంట కుంట, ఊరూరా ఊటకుంట అనే నినాదంతో ప్రభుత్వం జలసిరి కార్యక్రమాన్ని అమలు చేయడం జరుగుతుందని, అందువలన ప్రతి ఒక్కరూ నీటి సంరక్షణ చర్యలు చేపట్టి భూగర్భ జలాలను పెంపొందించు కోవాలని,ప్రతి ఒక్కరు వ్యక్తిగత పరిశుభ్రత తో పాటు పరిసరాల పరిశుభ్రత పాటించాలన్నారు. సెర్ప్ – డిఆర్డిఏ ఏపీఎం రాజీర్ మాట్లాడుతూ... మహిళలు ఆర్థిక సామాజిక విషయాల పైన విషయ పరిజ్ఞానాన్ని పెంపొందించుకొని, సాధికారత సాధించాలని సూచించారు. ఈ సమావేశంలో ఆయా గ్రామాల సర్పంచులు, సీసీలు గోలి కొమురయ్య, శ్యాంసన్, సుధాకర్, పంచాయితీ కార్యదర్శి మమత, వివో అధ్యక్షురాలు రజిత, స్వప్న, సిఆర్పి పంతంగి,రజిత, వివో ఏ జ్యోతి, రాధిక, యాకస్వామి, స్వప్న, ఆయా గ్రామాల ఫీల్డ్ అసిస్టెంట్లు, వివో కార్యనిర్వహణ కమిటీ సభ్యులు, మహిళా సంఘాల ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## సంధిరి రాజయ్య పార్థివదేహానికి కాంగ్రెస్ మండల అధ్యక్షుడు అల్లం నాగేశ్వర్ రావు నివాళి



**కేసముద్రం,మహబూబాబాద్ జిల్లా, ప్రతినిధి, జూలై. 24, తరంగాలు:**కేసముద్రం మున్సిపాలిటీ పరిధిలోని కిష్టాపురం గ్రామానికి చెందిన సంధిరి రాజయ్య, మృతి చెందారు. శనివారం ఆయన నివాసానికి చేరుకున్న కేసముద్రం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అల్లం నాగేశ్వర్ రావు, రాజయ్య పార్థివదేహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు.అనంతరం మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి, వారిని ఓదార్చారు. ఈ కష్టసమయంలో కాంగ్రెస్ పార్టీ కుటుంబానికి ఎల్లప్పుడూ అండగా ఉంటుందని ధైర్యం చెప్పారు. రాజయ్య పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు ఎండి అయూబ్ ఖాన్, ఎండి రఫీ, ఎండి తజోద్దీన్, పార్టీ శ్రేణులు మరియు స్థానిక గ్రామస్తులు పాల్గొన్నారు.

## టీఎల్ఎం ను ఉపయోగించి బోధనను కొనసాగించాలి

- ఎంఈఓ కాలేరు యాదగిరి..
- స్కౌటింగ్ ను ప్రోత్సహించాలని సూచన..



**కేసముద్రం,మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జూలై 24 తరంగాలు:**ఉపాధ్యాయులు టీఎల్ఎం ను ఉపయోగించి బోధనను కొనసాగించాలని కేసముద్రం మండల విద్యాశాఖ అధికారి కాలేరు యాదగిరి అన్నారు. ఎఫ్ ఎల్ ఎన్ ఎన్రిచ్మెంట్ కార్యక్రమం లో భాగంగా రెండవ రోజు శుక్రవారం కేసముద్రం విలేజ్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తెలుగు, గణితం పైన ఉపాధ్యాయులకు ఇంటిగ్రేటెడ్ టీచర్ ట్రైనింగ్ నిర్వహిం చారు.ఈ కార్యక్రమానికి కోర్స్ డైరెక్టర్ గా వ్యవ హరిస్తున్న మండల విద్యాధికారి కాలేరు యాదగిరి మాట్లాడు తూ.. 60 రోజుల రెమిడీయల్ లో భాగంగా తెలుగు భాష నైపుణ్యాలైన వినడం , మాట్లాడటం, పఠనం, లేఖనం పైన ప్రత్యేక శ్రద్ధ చూపాలని, టీ ఎల్ ఎం ను ఉపయోగించి వైయక్తిక భేదాలను దృష్టిలో పెట్టుకొని బోధనను కొనసాగిం చాలని తెలిపారు. అదేవిధంగా గణితంలో చతుర్విధ ప్రక్రియలైన కూడికలు, తీసివేతలు, గుణకారాలు, బాగా హారాలను టిఎల్ఎం ను ఉపయోగించి పిల్లలు బోధనలో భాగస్వాము లయ్యేలా చూడాలని సూచించారు.ప్రతి పాఠశాలలో స్కౌటింగ్ యూనిట్ ను ఏర్పాటు చేయాలని ప్రధానోపా ధ్యాయులకు ఎంఈఓ కాలేరు యాదగిరి సూచించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాజశేఖర్, ఆర్పీలు వట్నాల సత్యనారాయ ణ, వై.అశోక్,వి.భాస్కర్ రావు, ఈ. భాస్కర్, కె. సురేష్, వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ఖమ్మం జిల్లా త్రాగునీటి అవసరాలకు గోదావరి జలాలు

- డిప్యూటీ సీఎం భట్టి
- ఏన్కూరు కెనాల్ వద్ద నీటి ప్రవాహాన్ని పరిశీలించిన డిప్యూటీ సీఎం



**తరంగాలు ఖమ్మం జిల్లా బ్యూరో** : రాష్ట్రంలో నెలకొన్న 'ఎల్ నినో' తీవ్ర వాతావరణ పరిస్థితుల వల్ల ఖమ్మం జిల్లా ప్రజలు తాగునీటి ఎద్దడి ఎదుర్కోకుండా ప్రజా ప్రభుత్వం కీలక చర్యలు చేపట్టిందని రాష్ట్ర డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు తెలిపారు. భద్రాచలం వద్ద సీతారామ ప్రాజెక్టు నుంచి గోదావరి జలాలను తాగునీటి అవసరాల కోసం ఖమ్మం జిల్లాకు అందిస్తోందని అన్నారు. రెండు రోజులుగా నీటిని తరలిస్తున్న గోదావరి జలాలను డిప్యూటీ సీఎం భట్టి శుక్రవారం సాయంత్రం ఏన్కూర్ నాగార్జునసాగర్ ప్రాజెక్టు ఎడమ కాలువ రెడ్డిగూడెం వద్ద నీటి ప్రవాహాన్ని పరిశీలించారు. ఎల్ నినో ప్రభావం ఎంత ఉన్నప్పటికీ, జిల్లాలో ఏ ఒక్క గ్రామంలోనూ తాగునీటి సమస్య తలెత్తకుండా నిరంతరం పర్యవేక్షించాలని అధికారులకు ఉపముఖ్యమంత్రి దిశా నిర్దేశం దిశానిర్దేశం చేశారు.ఏన్కూర్ రెగ్యులేటర్ వద్ద నాగార్జునసాగర్ (ఎన్ ఎస్ పి) కాలువలోకి సీతారామ ఎత్తిపోతల పథకం నీటి పంపిణీ ప్రక్రియ వేగవంతంగా సాగుతోంది.సీతారామ ప్రాజెక్టు నుంచి సుమారు 1,500 క్యూసెక్కుల గోదావరి నీటిని ఏన్కూర్ రెగ్యులేటర్ వద్దకు తీసుకువచ్చి, అక్కడి నుంచి ఎన్ఎస్పీ కాలువ ద్వారా పలు చెరువులకు,ప్రాజెక్టులకు నీటిని తరలింపు జరుగుతోంది.ఏన్కూర్ రెగ్యులేటర్ నుంచి ఎన్ఎస్పీ కాలువ ద్వారా దిగువ వైపునకు 1,000 క్యూసెక్కుల నీరు ప్రవహిస్తోంది. ఈ నీరు సుమారు 100 కిలోమీటర్ల దూరంలో ఉన్న లంకా సాగర్ ప్రాజెక్టు వరకు వెళుతుంది. రెగ్యులేటర్ నుంచి ఎన్ఎస్పీ కాలువ ద్వారా పైభాగంలో ఉన్న ప్రాంతాలకు 500 క్యూసెక్కుల నీటిని మళ్లిస్తున్నారు. ఇందులో 250 క్యూసెక్కుల నీటిని వైరా రిజర్వాయర్‌కు మళ్లించడం జరుగుతోంది. మిగిలిన 250 క్యూసెక్కుల నీటిని పరిధిలోని చెరువులకు విడుదల చేస్తున్నారు.ఈ కార్యక్రమంలో వైరా ఎమ్మెల్యే మాలోతు రాందాస్ నాయక్, రాష్ట్ర హస్త కళల అభివృద్ధి సంస్థ చైర్మన్ నాయుడు సత్యనారాయణ, సుడా చైర్మన్ పువ్వాల్ల దుర్గాప్రసాద్, అధికారులు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.



# కేసముద్రంలో వైభవంగా కేటీఆర్ 50వ జన్మదిన వేడుకలు





- మొక్కలు నాటిన బీఆర్ఎస్ శ్రేణులు

**కేసముద్రం,మహబూబాబాద్ జిల్లా, ప్రతినిధి, జూలై. 24, తరంగాలు:**బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, తెలంగాణ రాష్ట్ర యువ నాయకుడు కేటీఆర్ (కల్వకుంట్ల తారక రామారావు) 50వ జన్మదిన వేడుకలు కేసముద్రం మున్సిపాలిటీ పరిధిలో ఘనంగా జరిగాయి. పట్టణ బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఈ వేడుకలు పార్టీ శ్రేణుల మధ్య పండుగ వాతావరణాన్ని తలపించాయి.పట్టణ అధ్యక్షుడు గుగులోత్ వీరు నాయక్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. కేటీఆర్ జన్మదినాన్ని పురస్కరించుకుని ముందుగా కేక్ కట్ చేసి ఒకరికొకరు మిఠాయిలు తినిపించుకుంటూ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. అనంతరం కేటీఆర్ పిలుపు మేరకు పర్యావరణ పరిరక్షణలో భాగంగా పార్టీ శ్రేణులంతా కలిసి కార్యాలయ ప్రాంగణంలో మొక్కలు నాటారు. కేటీఆర్ భవిష్యత్తులో మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఈ సందర్భంగా ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి శ్రీనాథ్ రెడ్డి, జాటోత్ హరీష్ నాయక్, కొండ్రెడ్డి రవీందర్ రెడ్డి, మేకల సురేష్, పాయిరాల శరత్, బానోతు దేవేందర్, రావుల వినయ్, కృష్ణ, ఎరుపుల కుమారస్వామి, వాంకుడోత్ రవి నాయక్, నజీర్ అహ్మద్, బానోత్ వెంకన్న, తారాసింగ్, కొమ్ము రాహుల్, కట్టమల్లు, కాసు సాయి, నాగుల్, బాదావత్ గణేష్, ధరావత్ రవీందర్, తరాల విజయ్, భీమ, జెకే, గఫార్‌తో పాటు పలువురు బీఆర్ఎస్ ముఖ్య నేతలు, కార్యకర్తలు మరియు అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## అనాథ పిల్లల చిరునవ్వులే మాకు గొప్ప బహుమతి: కేసముద్రం మున్సిపల్ చైర్‌పర్సన్ బానోత్ సునీత వెంకన్న



**కేసముద్రం,మహబూబాబాద్ జిల్లా, ప్రతినిధి, జులై.24, తరంగాలు:**కేసముద్రం మున్సిపల్ చైర్‌పర్సన్ శ్రీమతి బానోత్ సునీత భర్త బానోత్ వెంకన్న నాయక్ జన్మదినాన్ని పురస్కరించుకుని శుక్రవారం మహబూబాబాద్ జిల్లాలోని "దైవా కృప చిల్డ్రన్ హోమ్"లో అనాథ పిల్లలకు మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.రేకులతండాకు చెందిన బానోత్ శ్రీను, భూక్యా సేవల్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం ఏర్పాటైంది.?ఈ కార్యక్రమానికి కేసముద్రం మున్సిపల్ చైర్‌పర్సన్ శ్రీమతి బానోత్ సునీత - వెంకన్న,ముఖ్య అతిథిగా హాజరై, కేక్ కట్ చేసి పిల్లలకు శుభాకాంక్షలు తెలిపారు.



అనంతరం పిల్లలకు స్వయంగా భోజనం వడ్డించి, వారితో కలిసి భోజనం చేశారు. ఈ సందర్భంగా దైవా కృప చిల్డ్రన్ హోమ్ పిల్లలు చైర్‌పర్సన్ మేడంను శాలువాతో ఘనంగా సత్కరించి, పూలగుచ్ఛం అందజేసి తమ కృతజ్ఞతలు తెలిపారు.

### పిల్లలు ఉన్నత స్థాయికి ఎదగాలి

అనంతరం మీడియాతో మున్సిపల్ చైర్‌పర్సన్ మాట్లాడుతూ --- "అనాథ పిల్లల మధ్య మా భర్త వెంకన్న సార్ జన్మదిన వేడుకలు జరుపుకోవడం ఎంతో సంతోషాన్ని ఇచ్చింది. ఈ చిన్నారుల ముఖాల్లోని చిరునవ్వులే మాకు లభించిన అతిపెద్ద బహుమతి. వీరంతా బాగా చదువుకుని, జీవితంలో అత్యున్నత స్థాయికి ఎదగాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను. ఈ సేవా కార్యక్రమానికి సహకరించిన ప్రతి ఒక్కరికీ నా హృదయపూర్వక ధన్యవాదాలు" అని పేర్కొన్నారు.?ఈ కార్యక్రమంలో తోట అఖిల్, బానోత్ కుమార్, బాధవత్ అఖిల్, కేలోత్ సాగర్, ఇస్లావత్ చంటి తదితరులు పాల్గొన్నారు.

జాతీయ దిన పత్రిక
తరంగాలు
THARANGALU DAILY NEWS
శనివారం, 25 జూలై, 2026



## ఐక్య విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో విద్యా సంస్థల బంద్

- అంబేద్కర్ సెంటర్లో మానవహారం



**పర్వతగిరి, తరంగాలు (జూలై 24):** ఐక్య విద్యార్థి సంఘాలు రాష్ట్రవ్యాప్తంగా ఇచ్చిన పిలుపు మేరకు పర్వతగిరి మండల కేంద్రంలో విద్యా సంస్థలను మూసి వేసి,అనంతరం అంబేద్కర్ సెంటర్లో విద్యార్థులచే ర్యాలీ నిర్వహించి,మానవహారం చేపట్టడం జరిగింది. ఈ సందర్భంగా స్వేరో నాయకులు గారె జయరాజ్ మాట్లాడుతూ.. విద్యార్థుల పై జరిగిన లాఠీచార్జిని ఖండిస్తున్నామని, విద్యార్థుల న్యాయపరమైన డిమాండ్లను పరిష్కరించకుండా వారిపై దాడులు చేయడం హేయమైన చర్య ఆని, విద్యార్థులకు అందరూ మద్దతు తెలపాలని కోరారు. నీట్ పరీక్ష పేపర్ లీకేజీ వ్యవహారంపై నైతిక బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యా శాఖ మంత్రి తక్షణమే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ నాయకులు మరియు ఎన్ఎస్ యుఐ నాయకులు కందికట్ల అనిల్, భూక్య విజేందర్, స్వేరో నాయకులు కందికట్ల ప్రవీణ్, గారె జయరాజ్, యువజన నాయకులు, పృథ్వీ గౌడ్, మూడు దేవరాజ్, నాయకులు విద్యార్తి నాయకులు గౌతమ్, జై పాల్ పాల్గొన్నారు

## కేసముద్రం 'ప్రజ్వల్ రైస్ మిల్లు'లో టాస్క్‌ఫోర్స్, పౌరసరఫరాల అధికారుల ఆకస్మిక తనిఖీలు



**కేసముద్రం, మహబూబాబాద్ జిల్లా, ప్రతినిధి ,జులై. 24,తరంగాలు**:మహబూబాబాద్ జిల్లా కేసముద్రం మండలంలోని 'ప్రజ్వల్ రైస్ మిల్లు'లో శుక్రవారం పౌరసరఫరాల శాఖ, టాస్క్‌ఫోర్స్ అధికారులు ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. మండల కేంద్రంలో ఒక్కసారిగా అధికారులు నిర్వహించిన ఈ మెరుపు దాడులు స్థానిక వ్యాపారులు, మిల్లు యజమానుల్లో తీవ్ర కలకలం రేపాయి.?సమగ్రంగా స్టాక్, రికార్డుల పరిశీలన ?తనిఖీల సందర్భంగా అధికారులు మిల్లుకు సంబంధించిన రికార్డులను, ధాన్యం నిల్వలను క్షుణ్ణంగా తనిఖీ చేశారు. ముఖ్యంగా ప్రభుత్వం నుంచి కేటాయించిన ధాన్యానికి సరిపడా పౌరసరఫరాల శాఖకు అప్పగించాల్సిన సీఎంఆర్ బియ్యం) నిల్వలు సక్రమంగా ఉన్నాయా లేదా అనే అంశంపై ప్రత్యేక దృష్టి సారించారు. రికార్డుల్లో నమోదు చేసిన నిల్వలకు, మిల్లులో భౌతికంగా ఉన్న స్టాకుకు మధ్య తేడాలేమైనా ఉన్నాయా అన్న కోణంలో లెక్కలు తీశారు. వీటితో పాటు ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా మిల్లు నిర్వహణ సాగుతోందా లేదా అని ఆరా తీశారు.

**త్వరలోనే వివరాలు వెల్లడిస్తాం: అధికారులు**

?ఈ ఆకస్మిక దాడులకు సంబంధించి పూర్తి వివరాలను అధికారులు ఇంకా అధికారికంగా వెల్లడించలేదు. తనిఖీలపై ఉన్నతాధికారులను వివరణ కోరగా---?"రైస్ మిల్లులో తనిఖీల ప్రక్రియ ఇంకా కొనసాగుతోంది. పరిశీలన పూర్తిగా పూర్తయిన తర్వాతే అసలు విషయాలు, గణాంకాలను మీడియాకు వెల్లడిస్తాం" అని తెలిపారు.?మిల్లు వర్గాల్లో ఉత్కంఠఅధికారుల సడన్ రైడ్‌తో మండలంలోని ఇతర రైస్ మిల్లర్లలో కూడా ఉత్కంఠ నెలకొంది.రికార్డుల్లో ఏమైనా వ్యత్యాసాలు బయటపడ్డాయా? సిఎంఆర్ బియ్యం దారి మళ్లినట్లు ఆధారాలు లభించాయా? అధికారుల నివేదిక ఆధారంగా యజమాన్యంపై ఏ రకమైన చర్యలు తీసుకోబోతున్నారు? అనే విషయాలపై అధికారుల అధికారిక ప్రకటన వెలువడితే కానీ పూర్తి స్పష్టత రానుంది.

## కేటీఆర్ జన్మదినం సందర్భంగా వేద పాఠశాల విద్యార్థులకు నిత్యవసర సరుకులు పంపిణీ



**కుత్బుల్లాపూర్ జులై 24 ( తరంగాలు )**

బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు ( కేటీఆర్) 50వ జన్మదినాన్ని పురస్కరించుకొని శుక్రవారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం జగద్గిరిగుట్టలోని శ్రీ మాణికేశ్వరి మాత వేద పాఠశాల విద్యార్థులకు కుత్బుల్లాపూర్ నియోజక వర్గం బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు తెలంగాణ సాయి ఆధ్వర్యంలో బియ్యంతో పాటు నిత్యవసర సరుకులను పండ్లు కూరగాయలు విరాళాలు అందజేశారు అనంతరం వేద పాఠశాల విద్యార్థులతో, మాణికేశ్వరి మాత ఆలయ అర్చకులతో కేటీఆర్ జన్మదినానికి సంబంధించిన కేకును కట్ చేశారు. ప్రజా సంక్షేమం కోసం పనిచేసే కేటీఆర్ నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలు అష్టైశ్వర్యాలతో సుఖంగా జీవించాలని ఈ సందర్భంగా వారు ఆకాంక్షించారు.

## కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలి





- రాహుల్, ప్రియాంక గాంధీల అరెస్టులు ప్రజాస్వామ్యంపై దాడి
- వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు
- వర్ధన్నపేటలో కాంగ్రెస్ ఆధ్వర్యంలో భారీ ధర్నా..
- మోదీ దిష్టిబొమ్మ దహనం

**వర్ధన్నపేట ప్రతినిధి , జూలై 24, తరంగాలు :** ఢిల్లీలో లోక్‌సభ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ, కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీల అరెస్టులను ఖండిస్తూ, విద్యార్థులపై జరిగిన లాఠీచార్జీలు, నమోదైన కేసులను వెంటనే ఎత్తివేయాలని డిమాండ్ చేస్తూ వర్ధన్నపేట మండల కేంద్రంలోని వరంగల్--ఖమ్మం జాతీయ రహదారిపై కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో భారీ ధర్నా నిర్వహించారు.మండల అధ్యక్షుడు పోశాల వెంకన్న గౌడ్, టౌన్ అధ్యక్షుడు ఈగ దామోదర్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. కాంగ్రెస్ శ్రేణులు తండోపతండాలుగా పాల్గొని కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ ప్రధాని నరేంద్ర మోదీ దిష్టిబొమ్మను దహనం చేశారు.ధర్నా అనంతరం ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు మాట్లాడుతూ, నీట్ ప్రశ్నాపత్రం లీకేజీకి పూర్తి బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. విద్యార్థులపై జరిగిన పోలీసుల దాడి దేశంలోని ప్రతి పౌరుడిపై జరిగిన దాడితో సమానమని పేర్కొన్నారు. న్యాయం కోసం పోరాడుతున్న యువత గొంతును అణిచివేయడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమని అన్నారు.

దేశంలో విద్యా వ్యవస్థ ఎందుకు కుప్పకూలుతోందో, ప్రశ్నాపత్రాల లీకేజీలు ఎందుకు జరుగుతున్నాయో, విద్యా వ్యయం ఎందుకు పెరుగుతోందో కేంద్ర ప్రభుత్వం ప్రజలకు సమాధానం చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. శాంతియుతంగా నిరసన తెలుపుతున్న విద్యార్థులపై పోలీసులు బలప్రయోగం చేయడం రాజ్యాంగం కల్పించిన హక్కులను కాలరాయడమేనని అన్నారు. విద్యార్థులపై నమోదైన కేసులను వెంటనే ఉపసంహరించుకోవాలని కోరారు.అలాగే ఢిల్లీలో ప్రధానమంత్రి నివాసం ముట్టడి కార్యక్రమంలో రాహుల్ గాంధీని అడ్డుకోవడం, ఆయనపై జరిగిన చర్యలను తీవ్రంగా ఖండించారు. పరీక్షల ప్రశ్నాపత్రాల లీకేజీలు, నిరుద్యోగం, ఉద్యోగ నియామకాలలో అవకతవకలపై ప్రధాని నరేంద్ర మోదీ దేశ ప్రజలకు సమాధానం చెప్పాలని కాంగ్రెస్ పార్టీ తరఫున డిమాండ్ చేశారు.బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు విద్యార్థుల సమస్యలపై మొదట స్పందించకుండా ఇప్పుడు రాజకీయ ప్రయోజనాల కోసం మాట్లాడుతున్నాయని ఎమ్మెల్యే నాగరాజు విమర్శించారు. విద్యార్థులు, ప్రజలు ఈ విషయాన్ని గమనిస్తున్నారని, భవిష్యత్తులో ప్రజలే తగిన తీర్పు ఇస్తారని అన్నారు.ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు అయూబ్, మున్సిపల్ చైర్‌పర్సన్ పాలకుర్తి సారంగపాణి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ నరుకుడు వెంకటయ్య, టెంపుల్ కమిటీ చైర్మన్ కమ్మగోని ప్రభాకర్ గౌడ్,పీఏసీఎస్ చైర్మన్ కౌడగాని రాజేష్ ఖన్నా, జిల్లా ఉపాధ్యక్షుడు ఎద్దు సత్య నారాయణ , ఎస్సీ విభాగం రాష్ట్ర నాయకుడు మన్నె బాబురావు, జిల్లా నాయకులు సింగ్‌లాల్,మహిళా బ్లాక్ అధ్యక్షురాలు తీగల సునీత గౌడ్,సిదిరాల కుమారస్వామి, ఎండీ అఫ్సర్, కౌన్సిలర్లు, మార్కెట్ డైరెక్టర్లు బెజ్జం పాపారావు, కర్ర మాలతి రెడ్డి, ఖీమా నాయక్, సర్పంచ్‌లు చిటూరి రాజు, దుబ్బ అంజయ్య, దశరథం, కట్రియాల ఉపసర్పంచ్ నాంపల్లి రవీందర్, యూత్ కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షుడు కుల్ల యాకంతం,మరుపట్ల సాయి కుమార్,తదితరులు పాల్గొన్నారు.



## వర్ధన్నపేట ప్రభుత్వ ఆసుపత్రికి నూతన సూపరింటెండెంట్‌గా డా. బి. వీరీన్ బాధ్యతల స్వీకారం

- బాధ్యతలు చేపట్టిన అనంతరం ఆసుపత్రి ఆవరణలో పండ్ల మొక్కల నాటకం



**వర్ధన్నపేట ప్రతినిధి,జూలై 24,తరంగాలు :**

వర్ధన్నపేట ప్రభుత్వ ఆసుపత్రికి నూతన సూపరింటెండెంట్‌గా డా. బి. వీరీన్ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆసుపత్రి సిబ్బంది ఆయనకు ఘన స్వాగతం పలికి శుభాకాంక్షలు తెలిపారు.బాధ్యతలు చేపట్టిన అనంతరం రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న పచ్చదనం--పరిశుభ్రత కార్యక్రమంలో భాగంగా ఆసుపత్రి ఆవరణలో వివిధ రకాల పండ్ల మొక్కలను నాటారు. ఆసుపత్రి పరిసరాలను మరింత పరిశుభ్రంగా, పచ్చదనంతో తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఈ సందర్భంగా డా. వీరీన్ సూచించారు. మొక్కలు నాటడమే కాకుండా వాటి సంరక్షణ కూడా ప్రతి ఒక్కరి బాధ్యత అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎంఓ డా. భరత్, రామారావు, మహేందర్, నర్సింగ్ సూపరింటెండెంట్లు విక్టోరియా, ఫాతిమా, ఆసుపత్రి వైద్యులు, నర్సింగ్ సిబ్బంది, ఇతర ఉద్యోగులు పాల్గొన్నారు.



THARANGALU DAILY NEWS
శనివారం, 25 జూలై, 2026
జాతీయ దిన పత్రిక
తరంగాలు

# నోటీసులు లేకుండానే ఇళ్ల
# మెట్లు,ప్రహరీల కూల్చివేత





- ఇల్లంద కార్యదర్శిపై ఎంపీడీవోకు ఫిర్యాదు చేసిన 12వ వార్డు ప్రజలు
- పంచాయతీ అధికారి తీరుపై ఎంపీడీవో విచారణకు ఆదేశం
- ఘటన స్థలాన్ని పరిశీలించిన కాంగ్రెస్ నాయకులు
- న్యాయం చేస్తానని బాధితులకు హామీ ఇచ్చిన ఎమ్మెల్యే నాగరాజు

**వర్ధన్నపేట ప్రతినిధి , జూలై 24,తరంగాలు :** వరంగల్ జిల్లా వర్ధన్నపేట మండలం ఇల్లంద గ్రామంలోని 12వ వార్డులో ఎటువంటి ముందస్తు నోటీసులు ఇవ్వకుండా ఇళ్ల ముందున్న మెట్లు, ప్రహరీ గోడలను కూల్చివేశారని బాధిత కుటుంబాలు ఆరోపించాయి. ఈ ఘటనపై పంచాయతీ కార్యదర్శి, సర్పంచ్ తీరుపై ఎంపీడీవో విచారణకు ఆదేశాలు జారీ చేశారు. బాధితుల కథనం ప్రకారం, ఇల్లంద గ్రామపంచాయతీ సర్పంచ్ బేతి సాంబయ్య, పంచాయతీ కార్యదర్శి శంకర్రావు, ఉపసర్పంచ్ భర్త ఆధ్వర్యంలో సుంకరి బాబు, సంతోష్, రాజు కుటుంబాల ఇళ్ల ముందు ఉన్న మెట్లు, ప్రహరీ గోడలను తొలగించారు. దాదాపు 30 ఏళ్లుగా నివాసం ఉంటున్న తమకు ఎలాంటి ముందస్తు సమాచారం ఇవ్వకుండా కూల్చివేతలు చేపట్టారని వారు వాపోయారు. ఈ విషయంపై ప్రశ్నించగా, వరద కాల్వకు అడ్డుగా ఉన్న నిర్మాణాలను తొలగిస్తున్నామని, ఇరువైపులా కూడా ఇదే చర్యలు చేపడతామని పంచాయతీ కార్యదర్శి చెప్పినట్లు బాధితులు తెలిపారు. అనంతరం సర్పంచ్‌ను వివరణ కోరగా, పంచాయతీలో దరఖాస్తు ఇవ్వాలని సూచించినప్పటికీ, దరఖాస్తు పెండింగ్‌లో ఉండగానే మళ్లీ కూల్చివేతలు కొనసాగించారని ఆరోపించారు. అవసరమైతే ఇళ్లను కూడా కూల్చివేయాలని కార్యదర్శికి చెప్పినట్లు సర్పంచ్ వ్యాఖ్యానించారని స్థానికులు పేర్కొన్నారు. ఈ ఘటనపై 12వ వార్డు ప్రజలు ఎంపీడీవోకు వినతిపత్రం సమర్పించి, సంబంధిత పంచాయతీ సిబ్బందిపై చర్యలు తీసుకోవాలని కోరారు. సర్పంచ్ ఎన్నికల సమయంలో సహకరించలేదనే కక్షతోనే తమ ఇళ్లను లక్ష్యంగా చేసుకున్నారని గ్రామంలో చర్చ జరుగుతోందని వారు తెలిపారు. ఉపసర్పంచ్ భర్త అధికారిక హోదా లేకపోయినా వ్యవహారాల్లో జోక్యం చేసుకుంటూ తమపై ఒత్తిడి తెస్తున్నారని ఆరోపించారు.

ఈ అంశంపై ఎంపీడీవో స్పందిస్తూ, ఉన్నతాధికారులకు సమాచారం ఇవ్వకుండా ఎలాంటి కూల్చివేతలు చేపట్టవద్దని ఇప్పటికే అన్ని పంచాయతీ కార్యదర్శులకు ఆదేశాలు ఇచ్చామని తెలిపారు. అయితే ఇల్లంద గ్రామంలో జరిగిన కూల్చివేతల విషయాన్ని పంచాయతీ కార్యదర్శి తమ దృష్టికి తీసుకురాలేదని పేర్కొన్నారు. దీంతో కార్యదర్శిపై విచారణ జరిపి నివేదిక సమర్పించాలని సంబంధిత అధికారులను ఆదేశించినట్లు వెల్లడించారు. కూల్చివేతలతో తమ కుటుంబం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటోందని సుంకరి రాజు తెలిపారు. మెట్లు తొలగించడంతో తన కుమార్తె కిందపడి గాయపడిందని సుంకరి స్రవంతి ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ఘటనపై వివరణ కోరిన విలేకరులతో పంచాయతీ కార్యదర్శి దురుసుగా ప్రవర్తించాడని ఎంపీడీవో దృష్టికి తీసుకెళ్లగా, దీనిపైనా విచారణ చేసి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఘటన విషయం తెలుసుకున్న కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు ఎద్దు సత్యనారాయణ, మండల పార్టీ అధ్యక్షుడు పోశాల వెంకన్న, వార్డు సభ్యుడు బాషబోయిన ప్రవీణ్ సంఘటన స్థలాన్ని పరిశీలించారు. బాధితులకు న్యాయం చేయాలని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లడంతో పాటు ఎమ్మెల్యే కె.ఆర్. నాగరాజుకు విషయాన్ని వివరించారు. అనంతరం ఎమ్మెల్యే బాధితులతో ఫోన్‌లో మాట్లాడి, అధికారులపై తగిన చర్యలు తీసుకుని న్యాయం చేస్తానని హామీ ఇచ్చినట్లు నాయకులు తెలిపారు.



# ఇప్పుడు మౌనం వహిస్తే.. మరెప్పుడూ ప్రశ్నించలేం

- ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేసేవరకు వెనక్కి తగ్గం
- విద్యార్థుల భవిష్యత్ కోసమే తమ ఆందోళన
- కాక్రోచ్ పార్టీ వ్యవస్థాపకుడు అభిజీత్ దీప్కే వెల్లడి

న్యూఢిల్లీ,జూలై24: కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేసే వరకూ తమ ఆందోళనలు కొనసాగుతాయని కాక్రోచ్ జనతా పార్టీ స్పష్టం చేసింది. అదే తమ ప్రధాన డిమాండ్ అని తెలిపింది. గతంలో తమకు ఆందోళనలు చేసిన నేపథ్యం ఏమీ లేదని.. విద్యార్థుల భవిష్యత్తు కోసమే పోరాటం కొనసాగిస్తున్నామని సీజేపీ వ్యవస్థాపకుడు అభిజీత్ దీప్కే వెల్లడించారు. విద్యా వ్యవస్థ నాశనమైనందుకు దేశంలో యువకులు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని.. అందుకే కేంద్రాన్ని ప్రశ్నిస్తున్నామన్నారు. కొందరు వ్యక్తులకు భయపడి ప్రశ్నించకపోతే భవిష్యత్తు ఉండదని.. ఇప్పుడు మౌనం వహిస్తే, దేశం ఇంకెప్పటికీ ముందుకు సాగదని వ్యాఖ్యానించారు. దేశవ్యాప్తంగా నిరసనలు కొనసాగు తున్నాయని.. ప్రజల మద్దతును ఎప్పటికీ మరిచిపోబోమని దీప్కే పేర్కొన్నారు. యువత మద్దతుతోనే ఇన్ని రోజులు జంతర్‌మంతర్ వద్ద నిరసనలు కొనసాగిస్తున్నట్లు తెలిపారు. చర్చల కోసం తాము కేంద్రమంత్రి జేపీనడ్డా నివాసానికి వెళ్లబోమని.. జంతర్‌మంతర్ వద్దే చర్చలు జరగాలని డిమాండ్ చేశారు. కేంద్రంతో చర్చలు తటస్థ వేదికపైనే జరుగుతాయని స్పష్టం చేశారు. ధర్మేంద్ర ప్రధాన్‌ను మంత్రివర్గం నుంచి తప్పించడమే.. ఈ విషయంలో తీసుకునే కఠిన చర్య అని పేర్కొన్నారు. విద్యార్థులపై ఢిల్లీ పోలీసుల దమనకాండను ఖండించారు. సీజేపీ నేడు దేశవ్యాప్తంగా ఆందోళనలకు పిలుపునిచ్చింది. ఈ క్రమంలో ఢిల్లీలోని జంతర్‌మంతర్ వద్దకు వేల సంఖ్యలో యువకులు చేరుకుంటున్నారు. దీంతో అక్కడ పెద్ద ఎత్తున భద్రతాబలగాలను మోహరించారు.

## సిజెపి ఆందోళను ఆసరగా దుష్ప్రచారాలు

- ఆపరేషన్ సిందూర్ సమయంలోనూ ఇలాంటివే ప్రచారం
- 480కి పైగా సోషల్ మీడియా ఖాతాలు గుర్తించిన పోలీసులు

న్యూఢిల్లీ,జూలై24 ప్రస్తుత సీజేపీ ఆందోళనల నేపథ్యంలో పాకిస్థాన్‌కు చెందిన 480కి పైగా సోషల్ మీడియా ఖాతాలు తప్పుడు ప్రచారం చేస్తున్నాయని ఢిల్లీ పోలీసులు ఆరోపించారు. ఈ ఖాతాల ద్వారా వదంతులు, నకిలీ పోస్టులు, ఎడిట్ చేసిన వీడియోలను వ్యాప్తి చేసి విద్యార్థులను రెచ్చగొట్టే ప్రయత్నం జరుగుతోందని తెలిపారు. ఈ ఖాతాలను గుర్తించి బ్లాక్ చేసే పక్రియ కొనసాగుతోందని వెల్లడించారు. తాజాగా గుర్తించిన ఈ ఖాతాల ద్వారా 'ఆపరేషన్ సిందూర్' సమయంలో కూడా తప్పుడు సమాచారం ప్రచారమైందని ఢిల్లీ పోలీసులు తెలిపారు. ప్రజలు, ముఖ్యంగా విద్యార్థులు సోషల్ మీడియాలో కనిపించే ప్రతి సమాచారాన్ని నమ్మకుండా, అధికారిక వర్గాల ద్వారా ధ్రువీకరించుకోవాలని సూచించారు. ఆందోళనలు ప్రారంభమైనప్పటి నుంచి సోషల్ మీడియాలో వైరల్ అయిన కనీసం 18 తప్పుడు ప్రచారాలను ఇప్పటికే ఖండించామని తెలిపారు. నిరసనకారులపై పోలీసులు దాడి చేశారని, ఓ బాలిక మరణించిందని, కొందరు నాయకులను అదుపులోకి తీసుకున్నారని, గోళీలు లేదా మేకులు అమర్చిన లాఠీలు వాడారని వచ్చిన ప్రచారాలు వాస్తవం కాదని పోలీసులు స్పష్టం చేశారు (ఈజీ। ని।లిబ). సోషల్ మీడియాలో వచ్చే సందేశాలు, వీడియోలు లేదా పోస్టులను నిజానిజాలు తెలుసుకోకుండా ఫార్వర్డ్ చేయొద్దని, ఉద్దేశపూర్వకంగా తప్పుడు సమాచారం సృష్టించడం లేదా ప్రచారం చేయడం చట్టపరమైన చర్యలకు దారితీస్తుందని హెచ్చరించారు.

## విద్యార్థుల నిరసనలపై ప్రభుత్వ తీరు గర్హనీయం

- మోడీ ప్రభుత్వంపై మండిపడ్డ కాంగ్రెస్ ఎంపి సోనియా
- వైఫల్యాలను ఏకరవు పెడుతూ ప్రకటన విడుదల

న్యూఢిల్లీ,జూలై24 ప్రధానమంత్రి నరేంద్రమోదీ ప్రభుత్వంపై కాంగ్రెస్ అగ్రనేత సోనియా గాంధీ సంచలన ఆరోపణలు చేశారు. విద్యా వ్యవస్థలో చోటుచేసుకుంటున్న పరిణామాలు, విద్యార్థుల నిరసనలపై కేంద్ర ప్రభుత్వ వైఖరిని తప్పుపట్టారు. ముఖ్యంగా కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయకపోవడాన్ని ప్రశ్నించారు. ఈ మేరకు సోనియాగాంధీ ఓ ప్రకటన విడుదల చేశారు. విద్యా వ్యవస్థలో తీవ్రమైన వైఫల్యాలు వెలుగులోకి వచ్చినప్పటికీ సదరు కేంద్ర మంత్రి బాధ్యత వహించకుండా పదవిలో ఇంకా కొనసాగుతున్నారని సోనియా గాంధీ ధ్వజమెత్తారు. గత 12 ఏళ్లలో దేశవ్యాప్తంగా 152 పేపర్ లీక్ ఘటనలు జరిగాయని ప్రస్తావించారు. జాతీయ పరీక్షల నిర్వహణ వ్యవస్థలో లోపాలపై మోదీ ప్రభుత్వం వెంటనే సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ప్రైవేట్ కాంట్రాక్టర్ల చేతుల్లో నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ నిర్వహణను ఉంచడం వల్లే ఈ పరీక్షల విశ్వసనీయత దెబ్బతిందని ఆరోపించారు. పరీక్షా వ్యవస్థలో పారదర్శకత, బాధ్యతాయుతమైన విధానాలు అవసరమని పేర్కొన్నారు. విద్యార్థుల నిరసనలపై కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న వైఖరిని కూడా సోనియా గాంధీ తీవ్రంగా తప్పుపట్టారు. శాంతియుతంగా నిరసన వ్యక్తం చేస్తున్న యువతను దేశ భవిష్యత్తుగా చూడాల్సిందిపోయి దేశద్రోహులుగా చూస్తున్నారని ధ్వజమెత్తారు. జులై 20వ తేదీన విద్యార్థులపై టియర్ గ్యాస్ ప్రయోగించడం దురదృష్టకరమని పేర్కొన్నారు. ఈ ఘటన కేంద్ర హోంమంత్రి అమిత్ షా పర్యవేక్షణలోనే జరిగిందని ఆరోపించారు. అలాగే మోదీ హయాంలో పాఠశాల విద్యకు 50 శాతం, ఉన్నత విద్యకు 33 శాతం మేర బ్జడెట్ తగ్గించారని సోనియా గాంధీ దుయ్యబట్టారు. విద్యా రంగాన్ని బలోపేతం చేయాల్సిన సమయంలో మోదీ సర్కార్ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని సోనియాగాంధీ ఆగ్రహించారు.


# గీతన్నల చైతన్య బస్సు యాత్ర పోస్టర్
# ఆవిష్కరించిన మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్





- పాల్గొన్న గోపా డివిజన్ అధ్యక్షులు సమ్మయ్య గౌడ్ చిలువేరు

**హైదరాబాద్, జులై 24,తరంగాలు :** తెలంగాణ రాష్ట్ర కల్లుగీత కార్మిక సంఘం ( కేజీకేఎస్ ) ఆధ్వర్యంలో ఆగస్టు 2 నుంచి 18 వరకు రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించనున్న "అమరుల యాదిలో.. గీతన్నల చైతన్య యాత్ర" రాష్ట్ర బస్సు యాత్ర పోస్టర్‌ను శుక్రవారం హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రం (టీపీఎస్కే హాల్)లో మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్, మాజీ శాసన మండలి సభ్యులు చెరుపల్లి సీతారాములు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి కేజీకేఎస్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు మేకపోతుల రమణ అధ్యక్షత వహించగా, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బెల్లంకొండ వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సమ్మి ఫౌండేషన్ చైర్మన్, గోపా డివిజన్ అధ్యక్షులు చిలువేరు సమ్మయ్య గౌడ్ ప్రత్యేక ఆహ్వానం మేరకు పాల్గొన్నారు. ఈ సందర్భంగా చిలువేరు సమ్మయ్య గౌడ్ మాట్లాడుతూ, గీత కార్మికుల హక్కుల పరిరక్షణ, గీత వృత్తి అభివృద్ధి, సంక్షేమ పథకాల సమర్థ అమలు, గీత కార్మిక కుటుంబాల ఆర్థిక భద్రత కోసం చేపడుతున్న గీతన్నల చైతన్య యాత్ర ను ప్రతి గీత కార్మికుడు తన సొంత కార్యక్రమంగా భావించి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. గీత కార్మికుల సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లడం, వారి సంక్షేమం కోసం అందరూ సంఘటితంగా ముందుకు సాగాలని అన్నారు. ఈ సందర్భంగా గీత కార్మికులకు ఎన్నికల సందర్భంగా ప్రకటించిన రూ. 4,000 పెన్షన్, ప్రమాద మరణ ఎక్స్‌గ్రేషియాను రూ. 10 లక్షలకు పెంపు, 50 సంవత్సరాలు నిండిన గీత కార్మికులకు పెన్షన్, అలాగే వృత్తి నిర్వహించే ప్రతి గీత కార్మికుడికి 'కాటమయ్య రక్షణ కవచం' వంటి సంక్షేమ హామీలను ప్రభుత్వం త్వరితగతిన అమలు చేసి గీత కార్మిక కుటుంబాలకు అండగా నిలవాలని కోరారు...అదేవిధంగా, సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహాన్ని ప్రతిష్ఠించేందుకు ప్రభుత్వం సానుకూల నిర్ణయం తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఆగస్టు 2న మహబూబాబాద్ (మానుకోట)లో ప్రారంభమయ్యే రాష్ట్ర బస్సు యాత్రకు కేసముద్రం మండలంతో పాటు ఉమ్మడి మండల పరిధిలోని ప్రతి గ్రామం నుంచి గీత కార్మికులు, యువత, సంఘం నాయకులు పెద్ద ఎత్తున తరలివచ్చి చైతన్య యాత్రను విజయవంతం చేయాలని చిలువేరు సమ్మయ్య గౌడ్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గౌడ కల్లు గీత సంఘాల సమన్వయ కమిటీ రాష్ట్ర చైర్మన్ బాలగోని బాలరాజు గౌడ్, గౌడ సంఘం రాష్ట్ర అధ్యక్షులు పల్లె లక్ష్మణరావు గౌడ్, గోపా రాష్ట్ర అధ్యక్షులు బండి సాయన్న గౌడ్, గౌడ ఐక్య సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు అంబాల నారాయణ గౌడ్, వంగ సదానందం గౌడ్, ప్రభులింగం గౌడ్, వి. వెంకట నరసయ్య తదితరులు పాల్గొన్నారు.



## ప్రతి విద్యార్థికి రెండు జతల యూనిఫార్మ్‌లు అందించాలి

## జిల్లా కలెక్టర్లతో సిఎస్ వీడియో కాన్ఫరెన్స్

హైదరాబాద్,జులై 24: ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు రాష్ట్రంలోని ప్రభుత్వ స్కూళ్ళ, రెసిడెన్షియల్ పాఠశాలలోని ప్రతి విద్యార్థికి రెండు జతల యూనిఫార్మ్ ల చొప్పున నెలరోజుల్లోగా యూనిఫారం లను అందజేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు జిల్లా కలెక్టర్లను అధికారులను ఆదేశించారు. స్కూల్ యూనిఫామ్ ల తయారీ, పంపిణీ, ఎల్-నినో నేపథ్యంలో చేపట్టిన ప్రత్యామ్నాయ ప్రణాళికపై శుక్రవారం రాష్ట్ర సచివాలయం నుండి సిఎస్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్లు, సంబంధిత అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. యూనిఫామ్ లను కుట్టించడానికి 26 వేలమంది స్వయంసహాయక బృందాల మహిళలను గుర్తించామని అధికారులు తెలిపారు. స్కూల్ యూనిఫామ్ ల నాణ్యత విషయంలో ఎలాంటి రాజీ పడొద్దని, విద్యార్థులకు అందిన స్కూల్ డ్రెస్ లు, షూస్ తదితర స్కూల్ కిట్స్ ల నాణ్యతపై నేరుగా పాఠశాల విద్యార్థుల నుండే ఫీడ్ బ్యాక్ తీసుకోవాలని ముఖ్యమంత్రి ఆదేశించారని సిఎస్ ఈ సందర్భంగా గుర్తు చేశారు. సకాలంలో యూనిఫామ్ లను కుట్టించడమే లక్ష్యంగా పెట్టుకోవాలని, దీనిపై జిల్లా, మండల స్థాయి పర్యవేక్షణ కమిటీలను ఏర్పాటు చేసుకొని నిరంతరం పర్యవేక్షించాలని ఆయా జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. ఐఎండి నివేదికల ప్రకారం దేశంలోనే ఎల్-నినో ప్రభావం అధికంగా ఉన్న రాష్ట్రాల్లో తెలంగాణా ఒకటని, ఇప్పటివరకు రాష్ట్రంలో 27శాతం లోటు వర్షపాతం నమోదైందని అధికారులు తెలిపారు.

# మళ్లీ ఇంగ్లాండ్ టెస్టు కెప్టెన్‌గా జో రూట్!




అంతర్జాతీయ క్రికెట్ నుంచి బెన్‌స్టోక్స్ అనూహ్యంగా రిటైర్మెంట్ ప్రకటించడంతో ఇంగ్లాండ్ టెస్టు జట్టుకు కొత్త కెప్టెన్ ఎంపిక అనివార్యమైంది. ఈ సమయంలో టెస్ట్ జట్టు డిప్యూటీగా, వన్డే, టీ20 జట్టు కెప్టెన్‌గా ఉన్న హ్యారీ బ్రూక్ వైపే ఈసీబీ మొగ్గుచూపుతుందని అంతా భావించారు. అతడికే టెస్ట్ కెప్టెన్సీ ఇస్తుందని అంచనా వేశారు. కానీ ఇంగ్లాండ్ క్రికెట్ బోర్డు అందుకు సిద్ధంగా లేదని సమాచారం. సీనియర్ ప్లేయర్ జో రూట్‌కు టెస్ట్ కెప్టెన్సీ అప్పగించాలని ఈసీబీ భావిస్తోందట.వచ్చే ఏడాది స్వదేశంలో ఆస్ట్రేలియాతో జరిగే ప్రతిష్టాత్మక యాషెస్ సిరీస్ వరకు జో రూటే ఇంగ్లాండ్ టెస్ట్ జట్టును నడిపించే అవకాశం ఉందని 'ది అథ్లెటిక్' నివేదించింది. ఆగస్టు 19 నుంచి పాకిస్థాన్‌తో జరగనున్న మూడు టెస్టుల సిరీస్ నుంచి రూట్ కెప్టెన్సీ ప్రయాణం మళ్లీ మొదలుకా నున్నట్లు సమాచారం. ఇంగ్లాండ్ వైట్ బాల్ జట్ల కెప్టెన్‌గా ఉన్న హ్యారీ బ్రూక్ రాబోయే వన్డే ప్రపంచకప్ కోసం దృష్టి పెట్టాలని బోర్డు భావిస్తోంది. దీంతో టెస్టు జట్టు బాధ్యతలను అనుభవజ్ఞుడైన జో రూట్‌కే అప్పగించాలని ఇంగ్లాండ్ క్రికెట్ బోర్డు నిర్ణయానికి వచ్చిందట. న్యూజిలాండ్‌తో ఇటీవల ముగిసిన టెస్టు సిరీస్‌లో ఎదురైన ఓటమి తర్వాత ఇంగ్లాండ్ మేనేజ్‌మెంట్ జట్టులో పలు మార్పులు చేస్తోంది. ప్రధాన కోచ్ బ్రెండన్ మెక్‌కల్లమ్‌ను టెస్టు కోచ్ నుంచి తప్పుకున్నాడు. టెస్ట్ జట్టు తాత్కాలిక కోచ్‌గా మార్కస్ ట్రెస్కోథిక్ బాధ్యతలు స్వీకరించే అవకాశం ఉంది. కాగా జో రూట్ గతంలోనూ ఇంగ్లాండ్ కెప్టెన్‌గా ఉన్నాడు. 2017 నుంచి 2022 వరకు ఇంగ్లాండ్ జట్టును నడిపించాడు. మొత్తం 64 టెస్టుల్లో కెప్టెన్‌గా వ్యవహరించి 27 విజయాలను అందించాడు. అయితే 2022లో ఆ జట్టు ఆడిన 17 టెస్టుల్లో కేవలం ఒకే ఒక్క విజయం సాధించడంతో తీవ్ర విమర్శలు ఎదుర్కొని రూట్ కెప్టెన్సీ నుంచి తప్పుకున్నాడు. అయితే ప్రస్తుత క్లిష్ట సమయంలో జట్టును మళ్లీ విజయాల బాట పట్టించడానికి ఇంగ్లాండ్ జట్టులో కెప్టెన్సీకి రూట్ కంటే మెరుగైన ప్రత్యామ్నాయం మరొకటి లేదని బోర్డు భావిస్తోందట.

# మయాంక్ యాదవ్ అద్వితీయమైన బౌలింగ్

- మయాంక్ ప్రదర్శనతోనే విజయం సాధించాం
- టీమిండియా టీ20 కెప్టెన్ శ్రేయస్ అయ్యర్




మయాంక్ యాదవ్ అద్వితీయమైన బౌలింగ్ ప్రదర్శనతోనే జింబాబ్వేతో తొలి టీ20లో విజయం సాధించామని టీమిండియా టీ20 కెప్టెన్ శ్రేయస్ అయ్యర్ అన్నాడు. మయాంక్ అద్భుత బౌలింగ్ ప్రదర్శనతో విజయానికి ఫ్లాట్‌ఫామ్ సెట్ చేశాడని, ఆ తర్వాత వైభవ్ విధ్వంసకర బ్యాటింగ్‌తో పనిని పూర్తి చేశాడని పేర్కొన్నాడు. మూడు టీ20ల సిరీస్‌లో భాగంగా హరారే వేదికగా గురువారం జరిగిన తొలి మ్యాచ్‌లో సమష్టిగా రాణించిన భారత్ 7 వికెట్ల తేడాతో జింబాబ్వేను చిత్తు చేసింది. ఈ మ్యాచ్ అనంతరం మాట్లాడిన శ్రేయస్ అయ్యర్.. కెప్టెన్‌గా తొలి విజయం సాధించడం సంతోషంగా ఉందని చెప్పాడు. 'కెప్టెన్‌గా తొలి విజయం సాధించడం చాలా సంతోషంగా ఉంది. ఇంతకంటే ఆనందమైన విషయం మరొకటి లేదు. మా ఆటగాళ్లు ప్రణాళికలను అమలు చేసిన తీరు చాలా బాగుంది. ముందే చెప్పినట్లుగా పిచ్‌లో బౌన్స్ ఉంది. ముఖ్యంగా హార్డ్ లెంగ్త్ నుంచి మంచి బౌన్స్ లభించింది. మ్యాచ్ ప్రారంభంలో బౌన్స్‌లో వైవిధ్యం కూడా కనిపించింది. రెండు ఇన్నింగ్స్‌ల్లోనూ పిచ్ తీరు దాదాపు ఒకేలా ఉంది. కానీ మయాంక్ యాదవ్ మాకు అద్భుతమైన ఆరంభాన్ని అందించాడు. అతను తన లెంగ్త్‌ను నియంత్రిస్తూ.. ప్రత్యర్థి బ్యాటర్లకు పరుగులు తీసే అవకాశం ఇవ్వకుండా అద్భుతంగా బౌలింగ్ చేశాడు. ఆ తర్వాత పవర్ ప్లేలో వైభవ్ సూర్యవంశీ వచ్చి మాకు అదిరిపోయే ఆరంభాన్ని అందించాడు. జింబాబ్వేను ఆలౌట్ చేయాలని అనుకోలేదు. ఏ జట్టులోనైనా సరే.. ఇన్నింగ్స్‌ను చివరి వరకు తీసుకెళ్లి గౌరవప్రదమైన స్కోర్ అందించే బ్యాటర్ ఒకరు ఉంటారు. వాళ్లు పిచ్ పరిస్థితులను బాగా అర్థం చేసుకొని, భాగస్వామ్యాలు నెలకొల్పడం ప్రారంభించారు. నేను మాత్రం బౌలర్లందర్నీ రొటేట్ చేశాను. ఎందుకంటే ఇక్కడి పరిస్థితులకు అలవాటు పడాలని భావించాను.వైభవ్ సూర్యవంశీ బ్యాటింగ్ అద్భుతంగా ఉంది. అతను ఫియర్‌లెస్ యంగ్ బ్యాటర్. అతను ఆడిన విధానం అసాధారణం. అతనికి ఇక్కడ ఆడిన అనుభవం ఉంది. ఇక్కడి పిచ్‌లపై మంచి అవగాహన ఉంది. అండర్ 19 ఫైనల్లో అతను 175 పరుగులు చేశాడనుకుంటా. అందుకే మైదానంలోకి అడుగుపెట్టగానే అతనిలో అపారమైన ఆత్మవిశ్వాసం కనిపించింది. అతని బ్యాటింగ్ చూడటం చాలా సంతోషంగా ఉంది. ఈ సిరీస్‌కి ఇది చాలా మంచి ఆరంభం.'అని శ్రేయస్ అయ్యర్ చెప్పుకొచ్చాడు.

# లక్ష్మణ్ జట్టును నడిపించిన తీరు అమోఘం




### లక్ష్మణ్ హెడ్ కోచ్‌గా కొనసాగించాలి

### డిమాండ్ చేస్తున్న ఇండియా ఫ్యాన్స్

జింబాబ్వే పర్యటనలో శుభారంభం చేసిన టీమిండియా.. తమ వరుస పరాజయాల పరంపరకు బ్రేక్ వేసింది. పసికూన ఐర్లాండ్‌తో పాటు ఇంగ్లండ్‌తో సిరీస్‌ల్లో క్లీన్ స్వీప్ అయిన భారత్ తీవ్ర విమర్శలను ఎదుర్కొంది. వరుసగా 7 మ్యాచ్‌ల్లో ఒక్క విజయం సాధించలేకపోయిన భారత్.. జింబాబ్వే పర్యటనలో ఊరట విజయాన్ని అందుకుంది.మూడు టీ20ల సిరీస్‌లో భాగంగా గురువారం హరారే వేదికగా జరిగిన తొలి మ్యాచ్‌లో సమష్టిగా రాణించిన భారత్ 7 వికెట్ల తేడాతో గెలుపొందింది. కెప్టెన్ శ్రేయస్ అయ్యర్‌కు ఇదే తొలి విజయం. బ్యాటింగ్, బౌలింగ్, ఫీల్డింగ్‌లో టీమిండియా అదరగొట్టింది. బౌలింగ్‌లో మయాంక్ యాదవ్ అద్వితీయమైన ప్రదర్శన కనబర్చగా.. బ్యాటింగ్‌లో వైభవ్ సూర్యవంశీ విధ్వంసకర హాఫ్ సెంచరీతో సత్తా చాటాడు. అయితే ఈ పర్యటనకు టీమిండియా హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్ దూరంగా ఉండగా.. బీసీసీఐ సెంటర్ ఆఫ్ ఎక్స్‌లెన్స్(సీఓఈ) డైరెక్టర్ వీవీఎస్ లక్ష్మణ్ కోచ్‌గా వ్యవహరిస్తున్నాడు. అతని సపోర్ట్ స్టాఫ్ కూడా టీమిండియాకు సేవలందిస్తుంది. గంభీర్‌తో పాటు అతని సపోర్ట్ స్టాఫ్‌కు ఈ పర్యటనను విశ్రాంతి కల్పించారు.వీవీఎస్ లక్ష్మణ్ పర్యవేక్షణలో టీమిండియా తొలి విజయం సాధించడంతో ఆయననే హెడ్ కోచ్‌గా కొనసాగించాలని ఫ్యాన్స్ డిమాండ్ చేస్తున్నారు. జింబాబ్వేతో మ్యాచ్‌లో భారత బౌలింగ్ బాగుందని, అనుభవం లేని బౌలర్లతో లక్ష్మణ్ జట్టును నడిపించిన తీరు అమోఘమని కొనియాడుతున్నారు. కనీసం టీ20 ఫార్మాట్‌లోనైనా లక్ష్మణ్‌ను కోచ్‌గా కొనసాగించాలని బీసీసీఐని కోరుతున్నారు. టీమ్ ప్లానింగ్ అద్భుతంగా ఉందని ప్రశంసిస్తున్నారు. ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన జింబాబ్వే నిర్ణీత 20 ఓవర్లలో 7 వికెట్లకు 125 పరుగులే చేసింది. వెస్లీ మధెవెరే(34 బంతుల్లో 3 ఫోర్లు, సిక్స్‌తో 39), తడివానషే మరుమాని(20 బంతుల్లో 2 ఫోర్లు, సిక్స్‌తో 27 నాటౌట్) టాప్ స్కోరర్లుగా నిలవగా.. మిగతా బ్యాటర్లు దారుణంగా విఫలమయ్యారు. భారత బౌలర్లలో మయాంక్ యాదవ్(2/18), ప్రిన్స్ యాదవ్(2/16) రెండేసి వికెట్లు తీయగా.. శివమ్ దూబే, రవి బిష్ణోయ్ తలో వికెట్ పడగొట్టారు. అనంతరం భారత్ 13.2 ఓవర్లలోనే 3 వికెట్లకు 126 పరుగులు చేసి సునాయస విజయాన్నందుకుంది. టీనేజ్ సెన్సేషన్ వైభవ్ సూర్యవంశీ(19 బంతుల్లో 4 ఫోర్లు, 4 సిక్స్‌లతో 50) విధ్వంసకర హాఫ్ సెంచరీతో భారత విజయంలో కీలక పాత్ర పోషించాడు. ఇషాన్ కిషన్(24 బంతుల్లో 3 ఫోర్లు, 2 సిక్స్‌లతో 35), శ్రేయస్ అయ్యర్(24 బంతుల్లో 3 ఫోర్లతో 28 నాటౌట్) కీలక ఇన్నింగ్స్ ఆడారు. జింబాబ్వే బౌలర్లలో బ్లెస్సింగ్ ముజర్బానీ రెండు వికెట్లు తీయగా.. రిచర్డ్ నగర్వా ఒక వికెట్ పడగొట్టాడు.




# ఏషియన్ గేమ్స్ క్వార్టర్స్‌కు భారత జట్లు

జపాన్‌లో సెప్టెంబర్ 19 నుంచి అక్టోబర్ 4 వరకు జరగనున్న ఏషియన్ గేమ్స్‌లో భారత పురుషుల, మహిళల క్రికెట్ జట్లు నేరుగా క్వార్టర్ ఫైనల్ రౌండ్‌కు అర్హత సాధించాయి. ఈ పోటీల్లో క్రికెట్ మ్యాచ్‌లను టీ20 ఫార్మాట్‌లో నిర్వహించనున్నారు. 2023లో చైనాలో జరిగిన ఆసియా క్రీడల్లో స్వర్ణ పతకాలు సాధించిన భారత పురుషుల, మహిళల జట్లు డిఫెండింగ్ ఛాంపియన్‌లుగా ఈ ఈవెంట్‌లో బరిలోకి దిగబోతున్నాయి. పురుషుల విభాగంలో భారత్‌తో పాటు పాకిస్థాన్, బంగ్లాదేశ్, శ్రీలంక టాప్ సీడ్ జట్లుగా క్వార్టర్ ఫైనల్స్‌కు అర్హత సాధించాయి. పురుషుల విభాగంలో మిగిలిన 4 క్వార్టర్ ఫైనల్స్ బెర్తుల కోసం మొత్తంగా 6 జట్లు పోటీ పడుతున్నాయి. గ్రూప్-ఏలో అఫ్గానిస్థాన్, జపాన్, నేపాల్.. గ్రూప్-బీలో హాంకాంగ్ చైనా, మలేషియా, ఒమన్ ఉన్నాయి. ప్రతి గ్రూప్‌లో తొలి 2 స్థానాల్లో నిలిచిన జట్లు టాప్-8కు అర్హత సాధిస్తాయి. సెప్టెంబర్ 28న భారత్ క్వార్టర్ ఫైనల్ మ్యాచ్ ఆడనుంది. అక్టోబర్ 1న సెమీ ఫైనల్స్, 3న కాంస్య పతక మ్యాచ్ జరగనుంది. ఇక అదే రోజు గోల్డ్ మెడల్ మ్యాచ్ నిర్వహించనున్నారు. మరోవైపు మహిళల విభాగంలో 8 జట్లకు డైరెక్ట్ నాకౌట్ విధానంలో సెప్టెంబర్ 17 నుంచి 22 వరకు మ్యాచ్‌లు జరుగుతాయి. క్వార్టర్ ఫైనల్స్‌లో జపాన్‌తో భారత్, బంగ్లాదేశ్‌తో చైనా, శ్రీలంకతో మలేషియా, పాకిస్థాన్‌తో థాయ్‌లాండ్ తలపడనున్నాయి.

**ఏషియన్ గేమ్స్‌కు భారత పురుషుల జట్టు..**

శ్రేయస్ అయ్యర్ (కెప్టెన్), తిలక్ వర్మ (వైస్ కెప్టెన్), రవి బిష్ణోయ్, అభిషేక్ శర్మ, నితీశ్ కుమార్ రెడ్డి, జస్‌ప్రీత్ బుమ్రా, సంజు శాంసన్, అక్షర్ పటేల్, హర్షిత్ రాణా, ఇషాన్ కిషన్, వాషింగ్టన్ సుందర్, అర్షదీప్ సింగ్, శివమ్ దూబే, వరుణ్ చక్రవర్తి, వైభవ్ సూర్యవంశీ

**ఏషియన్ గేమ్స్‌కు భారత మహిళల జట్టు:**

హర్మన్ ప్రీత్ కౌర్ (కెప్టెన్), స్మృతి మంధాన (వైస్ కెప్టెన్), షెఫాలీ వర్మ, జెమీమా రోడ్రిగ్స్, దీప్తి శర్మ, రిచా గోష్, జి. కమిలిని, భారతి పుల్మాలి, శ్రీ చరణి, రేణుకా ఠాకూర్, అరుంధతి రెడ్డి, క్రాంతి గౌడ్, నందిని శర్మ, శ్రేయాంక పాటిల్, రాధా యాదవ్

# జననాయగన్ ఓపెనింగ్స్ అంతంతమాత్రమే

### జి 5 ఓటిటి హక్కులు పొందినట్లు ప్రచారం

తమిళ స్టార్ హీరో, తమిళనాడు ముఖ్యమంత్రి దళపతి విజయ్ నటించిన చివరి చిత్రం 'జన నాయగన్' తెలుగులో 'జన నాయకుడు' ఎట్టకేలకు జూలై 23న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో విడుదలైంది. రిలీజ్‌కి ముందు ఈ చిత్రంపై భారీ అంచనాలు నెలకొన్నాయి. అయితే మూవీ విడుదల తర్వాత బాక్సాఫీస్ వద్ద ఆశించిన స్థాయి ఓపెనింగ్స్ రాకపోయినా, ఇప్పుడు సినిమా ఓటీటీ హక్కుల వ్యవహారం ఇండస్ట్రీలో హాట్ టాపిక్‌గా మారింది. దర్శకుడు హెచ్. వినోద్ తెరకెక్కించిన ఈ పొలిటికల్ యాక్షన్ డ్రామాలో విజయ్ రిటైర్డ్ ఐపీఎస్ అధికారి దళపతి వెట్రి కొండన్ పాత్రలో కనిపించారు. పూజా హెగ్డే హీరోయిన్‌గా నటించగా, బాబీ డియోల్, ప్రకాష్ రాజ్, ప్రియమణి, మమితా బైజు కీలక పాత్రలు పోషించారు. సినిమాలో విజయ్ మాస్ ఎలివేషన్స్, యాక్షన్ సన్నివేశాలు అభిమానులను ఆకట్టుకున్నప్పటికీ, కథనం నెమ్మదిగా సాగడం, కొన్ని సన్నివేశాలు సాగదీతగా ఉండటంపై మిశ్రమ స్పందన వ్యక్తమవుతోంది. సినిమా విడుదలకు ముందే అమెజాన్ ప్రైమ్ వీడియో ఈ సినిమా డిజిటల్ హక్కులను సుమారు రూ.110 కోట్లకు సొంతం చేసుకునే దిశగా చర్చలు జరిపినట్లు సినీ వర్గాల్లో వార్తలు వినిపించాయి. అయితే విడుదల ఆలస్యం, ఇతర కారణాలతో ఆ ఒప్పందం చివరికి కుదరలేదని సమాచారం. ఆ తర్వాత ప్రముఖ ఓటీటీ సంస్థ జీ5 ఈ సినిమా హక్కులను సుమారు రూ.50 కోట్లకు దక్కించుకున్నట్లు ప్రచారం జరుగుతోంది. దీంతో దాదాపు రూ.60 కోట్ల తేడాతో ఓటీటీ భాగస్వామి మారిపోయిందనే వార్తలు సినీ వర్గాల్లో చక్కర్లు కొడుతున్నాయి. అయితే దీనిపై చిత్ర నిర్మాణ సంస్థ నుంచి ఇప్పటివరకు అధికారిక ప్రకటన వెలువడలేదు. ప్రస్తుతం వినిపిస్తున్న సమాచారం ప్రకారం ఆగస్టు 21 నుంచి 'జన నాయగన్' జీ5లో స్ట్రీమింగ్‌కు వచ్చే అవకాశం ఉంది. తమిళంతో పాటు తెలుగు, హిందీ, కన్నడ, మలయాళ భాషల్లో సినిమా అందుబాటులోకి రానుందని తెలుస్తోంది. విజయ్ సినీ జీవితానికి ముగింపు పలికిన ఈ చిత్రాన్ని థియేటర్లలో చూడాలని అభిమానులు భావిస్తుండగా, ఓటీటీ విడుదల కోసం కూడా ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. అయితే డిజిటల్ రిలీజ్, హక్కుల వివరాలపై చిత్ర బృందం నుంచి అధికారిక ప్రకటన రావాల్సి ఉంది.

